306 544

ESTD 1921
P.S. బ్రాండ్ తారపావిన్స్
100% గ్యారంటీ వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు
మీకు కావలసిన సైజులలో లభించును
పెనుమాత్రుల సూర్యనారాయణరావు & సన్స్
స్టాల్ నెం 135 నామక్కల్ కోట్ యోగోజిల్లా
పట్టు పేరు రావలు, బాంబు బిళ్ళ, జీవాన్
మడతమంతం సుత్తులు, లారీ పట్టాలు లభించును.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA- Regd. No. H/HD 221 - Licenced to post Without prepayment - హైదరాబాదు - ఆదివారం - 23-9-1984 - సంపుటం 71 - సంచిక 172 - పేజీలు 10 - వెల : 80 పైసలు ★ HYDERABAD EDITION

అమృతాంజనము
ఒళ్ళు నొప్పులను
చప్పున తగ్గించే
చల్లని మందు

శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 22:

నగరంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అవసరమైన కఠినచర్యలన్నింటిని తీసుకుంటూనే ఉన్నామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు ప్రకటించారు.

ఈ విషయంలో అధికారులతో విపరంగా సంప్రదించి చర్యలు తీసుకుంటామని మద్రాసునుంచి తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. హైదరాబాదులో నెలకు విద్రోహ శక్తులు క్రమపద్ధతిలో అల్లర్లను రెచ్చగొడుతున్నారని ఆయన తెలిపారు.

లోగడ నిర్ణయించిన ప్రకారం పోలు వారం వరకు తాను మద్రాసులో ఉండవలసిందని అయితే నేడు అనుకున్నట్లుగా పాతనగరంలో కర్ఫ్యూ తీయలేదనే వార్త విన్నతర్వాత వ్యధిచెంది మద్రాసులో ఉండలేక ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని నగరానికి వెంటనే వచ్చామని ఆయన వివరించారు.

తన ప్రాణంకన్నా, రాజ్యం కన్నా రాష్ట్రప్రయోజనాల పరిరక్షణే తనకు ముఖ్యమని శ్రీ రామారావు చెప్పారు. శ్రీమతి బసవతారం కారకం ఆరోగ్యం గురించి విలేకరులు అడిగినప్పుడు ఆమె పరిస్థితి ఏమీ బాగలేదని పడకమీద ఒకవైపు నుంచి మరొకవైపుకు తిరగలేక పోతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

శాంతిభద్రతల పరిస్థితిని కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకొని ప్రజలలో విశ్వాసాన్ని కలిగించటం తన తక్షణ కర్తవ్యమని ఆయన చెప్పారు.

శాంతిభద్రతలను కాపాడడానికి పార్టీలు వ్యక్తుల ప్రమేయం లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఇదివరకే ఆదేశించానని ఆయన తెలిపారు.

నగరంలో 9 వ తేదీనుంచి జరుగుతున్న సంఘటనలపై న్యాయవిచారణ జరపించాలన్న డిమాండ్ గురించి అడుగగా ముందు ఆ వివరాలన్నీ తాను పరిశీలించవలసి వున్నదని శ్రీ రామారావు అన్నారు.

అందరూ సంతోషంగా వుండి, ఈయన మాత్రం విచారంగా వుండటానికి కారణం — రిటైర్‌మెంటు వయసు 55 కి తగ్గిస్తారేమోనని!

★ పర్వతారోహణలో జపానీయుని మృతి

హిమాలయ పర్వతాల పడమటి ప్రాంతంలోని మనాశిఖరంపై అధిరోహించడానికి వెళ్ళిన నలుగురు పర్యాటక జపానీయుల బృందం నాయకుడు శ్రీ మసాకి కనినో సెప్టెంబరు 10వ తేదీన మంచుశిల జారిపడి మరణించాడు.

ఈ శిఖరం ఎత్తు 7077 మీటర్లు. శిఖరానికి 200 మీటర్ల దూరంలో ఉన్నప్పుడు శ్రీ కనినో శ్రీ టోసినుసా నందాలపై మంచుశిల జారిపడింది. శ్రీ కనినో (30 ఏళ్ళు) ఏమైందో తెలియలేదు. శ్రీ నందా (21 ఏళ్ళు) కుడెబ్బ లేపిగల్లేదు.

ఈ సంఘటన జరిగిన తర్వాత రెండు రోజులపాటు కనినో కోసం వెదికారు. తర్వాత విరమించుకున్నారు.

నందా, మోరిన ఇద్దరు మన్ శిఖరాన్ని అధిరోహించే ప్రయత్నాన్ని విరమించుకుని న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

★ రైల్లో పొగ తెచ్చిన తంటా

పశ్చిమ రైల్వేకు చెందిన ఒక సబర్బన్ రైల్లో ఒక - పెట్టెలో పొగలు గ్రాస్ నుండి పిడ్జ్ రివ్వలు, పొగ రావడంతో కొందరు ప్రయాణికులు భయపడి క్రిందికి దూకేశారు. నలుగురికి దెబ్బలు తగిలాయి.

రైలు తర్బిగేటుకు వెళ్తుండగా గ్రాంట్ రోడ్డు, కొంటాలు సెంట్రల్ స్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. క్షతగాత్రులు, వెంటనే అక్కడికి వెళ్లారు. ముగ్గురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మరో ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రిలో చేర్చారు.

రైల్లో వ్యూజ్ ఎగిరిపోవడంవల్ల పొంటోగ్రాఫ్ పాడైనట్లు పశ్చిమ రైల్వే ప్రతినిధి తెల్పారు.

★ మరణహోమం

భావనగర్ జిల్లా గిరిధర్ పోలీసు స్టేషను పరిధిలోని రెండు గ్రామాల మధ్య మూడు బోట్లు జరిగిన మోరమైన మరణకాండలో 10 ఎళ్ళ బాలుడు, రెండు వేర్వేరు కుటుంబాలలోని ఇద్దరు సోదరులు మరణించారు. ఈ మరణకాండలో మొత్తం 10 మంది చనిపోయారు. "దర్బార్"లు, "పటేల్"ల మధ్య ఏడాదిగా రాజకుంటున్న వివాదమే ఈ దాడులకు కారణం.

మంగధా, రంజ్జాగ్రామాల మధ్య పటేల్ వర్గానికి చెందిన వారు ఒక ట్రాక్టర్‌లో వెళ్తూంగా దర్బార్ వర్గానికి చెందిన కొందరు దుండగులు వారిని అడకాయించి కాల్పులజరిపారు. దివాలీ అనే పేరుగల వ్యక్తుడు వెంటనే మరణించింది.

ఈ కాల్పులలో గాయపడి అహమ్మదాబాదు సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు రైతులు ధనజీ పురుషోత్తం ఈ విషయాలను తెలియజేశారు. వీరు మంగధా గ్రామానికి చెందినవారు. దుండగులు తమ గ్రామానికి సమీపంలోని ఫమెల్ గ్రామానికి చెందినవారని, వారు మూడు బోట్లు బాడుతూ జరిపారని తెలియజేశారు.

దర్బార్‌లు ఒక పొలంలో ఒక గుట్టపేనక దాక్కున్నారని, పటేల్‌ల బాహాటం అటుగానే వారు ఇవరలకు వచ్చి దాటి వెళ్లి అటకాయించారని, కాల్పులు జరిపి పైర్ మండిగారిని తీసివేశారని విడువకుండా పటేల్‌లపై కాల్పులు జరుపుతూ వచ్చారని వారు చెప్పారు.

ఈ కాల్పులలో వీరంతువుతో సహా ఇద్దరు మరణించారు మరో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు సోదరులు కూడా ఉన్నారు, ఈ సోదరులు తర్వాత భావనగరు ఆస్పత్రిలో మరణించారు. దుండగులు తర్వాత మంగధాకు వెళ్ళి ఎడ్లబండిలో నుండి గడ్డివి తీస్తున్న మరో ఇద్దరు సోదరులనుకాల్చి చంపారు.

మరో నలుగురిని బొలాలలో పని చేసుకుంటూ ఉండగా కాల్చి చంపారు. ఏడాది క్రితం మంగధా గ్రామానికి చెందిన ఒక దాలిక్షు లలవంతంగా ఎత్తుకు పోవడానికి ఫమెల్ గ్రామంలో "దర్బార్"లు ప్రయత్నించినప్పుడు మంగధా గ్రామస్థులు వారితో కలబడి వారి ప్రయత్నాం విఫలం కుండా చేశారు. ఈ పంగర్షణలో ముగ్గురు దర్బార్‌లు మరణించారు. అప్పటి నుండి ఉభయ వర్గాల మధ్య వైరం జరుగుతున్నది.

కఠిన చర్యలు: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 22:

నగరంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అవసరమైన కఠినచర్యలన్నింటిని తీసుకుంటూనే ఉన్నామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు ప్రకటించారు.

ఈ విషయంలో అధికారులతో విపరంగా సంప్రదించి చర్యలు తీసుకుంటామని మద్రాసునుంచి తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. హైదరాబాదులో నలుగు విద్రోహ శక్తులు క్రమపద్ధతిలో అల్లర్లను రెచ్చగొడుతున్నారని ఆయన తెలిపారు.

తన ప్రాణంకన్నా, రాజ్యం కన్నా రాష్ట్రప్రయోజనాల పరిరక్షణే తనకు ముఖ్యమని శ్రీ రామారావు చెప్పారు. శ్రీమతి బసవతారం కారకం ఆరోగ్యం గురించి విలేకరులు అడిగినప్పుడు ఆమె పరిస్థితి ఏమీ బాగలేదని పడకమీద ఒకవైపు నుంచి మరొకవైపుకు తిరగలేక పోతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్ర శాసన సభలో తనకు మెజారిటీ ఉందిగనే తనను పదవి నుండి తొలగించడం పట్ల ప్రజలు ప్రదర్శించిన వైఖరి ప్రజాస్వామ్యం పునాదులనే కదిలించివేసిందని ఆయన చెప్పారు.

ప్రజలలో నూతన చైతన్యం వెల్లివిరిసిందని ఆయన తెల్పారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, రాజ్యాంగాన్ని నిలబెట్టడానికి ప్రజలు పాటుపడే పరిస్థితి ఈ పరిణామాలను ఎదుర్కొన్నందుకు ఆయన ప్రజలను అభినందించారు.

తనను అంటి పెట్టుకొని ఉండి, అత్యంత ప్రమాద సమయంలో మొదటి 163 మంది శాసన సభ్యులు ప్రశంసా పాత్రులన్నారు. అలవైన ప్రలోభాలకు వారు లొంగలేదన్నారు. ఒక్కొక్కరికి రూ. 50 లక్షలను, మంత్రి పదవిని ఇస్తామని ఆశ చూపారన్నారు.

ప్రజలనమ్మలేని ఏకమై పోరాటం సాగించాయని, అంతా కలిసే సాధించలేనిదేమీ ఉండదని నిరూపించాయని శ్రీ రామారావు తెల్పారు. తాను ప్రతి పక్షానికు మంత్రి పదవి ఇస్తానని చెప్పానని, అలా చేయడం వల్ల ఒక సత్సంప్రదాయాన్ని సృష్టించినట్టు కాగలదని తాను భావించానని ఆయన చెప్పారు.

వార్తా పత్రికలు అద్వితీయమైన ప్రతిభావంతమైన భూమికను నిర్వహించినందుకు అభినందించారు. ప్రజాస్వామ్యం పట్ల ప్రజలలో నూతన చైతన్యాన్ని సృష్టించిన ఘనత పత్రికలు వారికే దక్కుతుందన్నారు.

అఖిల భారత స్థాయిలో మీకు ఎదైనా భూమికను నిర్వహించాలనుకుంటున్నారని ప్రశ్నించగా శ్రీ రామారావు తన కాషాయ వస్త్రాలనేసి చూపించి "నాకు కోర్కెలు లేవు. ఆసలు లేవు" అన్నారు.

సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్న సంఘ విద్రోహ శక్తులను తాను ఇనుప హస్తంతో అణచివేస్తానని ఆయన చెప్పారు.

హైదరాబాదులో చెలరేగుతున్న మతకల్లోలాల గురించి మాట్లాడుతూ అల్లర్లు రెచ్చగొడుతున్న వారు, చేలకలు, అసైక్షత శక్తులు, పెద్దతెద్దలు కలగా ఉంటూ నిర్వయంగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారని, మనుష్యులు జీవించడానికే పుట్టారు కాని మరణించడానికి కాదని, అందువల్ల తాను ఈ శక్తుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తానని ఆయన తెలియజేశారు.

అడయార్ కాన్సర్ ఆస్పత్రిలో తన భార్య చికిత్స పొందుతున్నదని, అమెతో రెండురోజులు గడపాలని తాను ఇక్కడి వచ్చానని, కాని హైదరాబాదులో గాంధి విద్రతల పరిస్థితి దృష్ట్యా తాను ఈరోజు మధ్యాహ్నమే తిరిగి వెళ్ళిపోవాలనుకుంటున్నానని ఆయన చెప్పారు.

తన భార్య ఆరోగ్యపరిస్థితి బాగుండి లేదని, తన రాకవల్ల ఆమెకు కొంత ఉల్లాసం కలిగిందని, ఆమెకూడా అన్నింటికన్నా దేశప్రయోజనాలనే ముఖ్యంగా భావిస్తుందని ఆయన తెల్పారు.

నాదెండ్ల నిర్ణయాలన్నీ పునఃపరిశీలన

మద్రాసు, సెప్టెంబరు 22:

శ్రీ భాస్కరరావు వెల్లాళ్ళపాటు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాలన్నిటిని మంత్రివర్గం పరిశీలిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు పేరిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ రామారావు అంతకుముందు తీసుకున్న నిర్ణయాలను రద్దుచేస్తూ శ్రీ భాస్కరరావు ఆనక నిర్ణయాలు చేశారు. శ్రీ భాస్కరరావు నిర్ణయాలు పనకరాక ఎత్తుగడలని శ్రీ రామారావు తెల్పారు.

"తప్పు చేయడం మానవ సహజం. నేను తప్పుమేసి ఉండవచ్చును" అని ఆయన అన్నారు. శ్రీ భాస్కరరావుకు, ప్రధాన కార్యదర్శికి ఈ నిర్ణయాలతో సంబంధం ఉన్నదని ఆయన చెప్పారు. ఇందుకు ఉదాహరణగా ఫైర్ మెంబరు వయస్సు తగ్గించవలసిగురించి పేర్కొంటూ వారు అప్పుడు తనతో ఉన్నదున్నట్లు చెప్పి ఉండవలసిందని ఆయన తెల్పారు.

ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే రాజకీయాల పట్ల తన అజ్ఞానాన్ని, "ఈ వ్యక్తులు" అవకాశం తీసుకుని తనను ప్రక్కకి లాగడానికి దారిని సుగమం చేసుకున్నట్లు తనకు అనుమానం కలుగుతున్నదన్నారు.

తన చిన్నపుడు ఎవరెలాంటివారో, ఏది ఎవిటో తెలిసిందని, ఈ అనుభవం తాను ఎలిచేపే తీరులో అవసరమైన దిద్దుబాట్లు చేసుకోవడానికి పాయపడుతుందని శ్రీ రామారావు తెల్పారు.

కాగా పి.డి.ఎఫ్. నాయకుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి, మాజీ కాంగ్రెస్ నాయకుడు, ఇటీవల శ్రీ రామారావుకు అండగా నిలిచిన వరంగల్ జిల్లా శాసన సభ్యుడు శ్రీ ఎన్. యతిరాజారావు శ్రీ రామారావు మంత్రివర్గంలో చేరవచ్చునని అంటున్నారు.

నగరానికి చెందిన శాసన సభ్యులాలు కుమారి కాత్రగడ్డ ప్రసూనకు మంత్రి పదవి జారావు లభ్యమైనప్పటికీ నవీన అంటున్నారు. నగరంలో తె.దే. (ఎన్.టి.ఆర్) వర్గం సభ్యులు ముగ్గురు మాత్రమే వున్నారు.

విశాఖపట్నం జిల్లాకు చెందిన శ్రీ జి. మదుసూదనరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శ్రీ ఎం. కృష్ణారెడ్డి కర్నూలు జిల్లాకు చెందిన శ్రీ టి.వి. మోహనరెడ్డి, అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ కే. రామచంద్రారెడ్డి లేదా డాక్టర్ వి. కేశన్నలకు మంత్రి పదవులు లభించ వచ్చునని అంటున్నారు.

చిత్తూరు జిల్లా నుండి డాక్టర్ తత్తుల శ్యామల, శ్రీ జి. మద్దుకృష్ణ నాయుడు, శ్రీమతి ఎన్. జాన్సీలక్ష్మి, శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు మంత్రి పదవికి పోటీ పడుతున్నారు.

ప్రకాశం జిల్లా నుండి డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు, శ్రీ ఆరెటి కోటయ్య పేర్లు మంత్రి పదవికి వినిపిస్తున్నాయి. అయితే తమకు మంత్రి పదవి ఇచ్చి తీరాలని, శ్రీ పేటూరి నారాయణ స్వామిపట్టుపడుతున్నట్లు తెలిసింది.

గుంటూరు జిల్లా నుండి శ్రీ జాలకంటి నాగిరెడ్డి, శ్రీ డి. వీరయ్యచౌదరి, శ్రీ జె. ఆర్. పుష్పరాజ్‌లలో ఒకరికి మంత్రి పదవి లభించగలదని అంటున్నారు. కృష్ణా జిల్లా నుండి శ్రీ వసంత నాగేశ్వరరావుకు మంత్రి పదవి లభిస్తుందని అంటున్నారు.

తూర్పుగోదావరి జిల్లా పరిషత్ కమ్మవారి ఆధీనంలో వున్నందున తొమ్మిది మంది శాసన సభ్యులు వున్న కాపులకు తమకు కూడా మంత్రిపదవి యివ్వాలని కోరుతున్నారు. ఈ జిల్లా నుండి పెనుమర్తి పరిగణలకు చెందిన శ్రీ వై. రామకృష్ణుడు ఇప్పటికే మంత్రిగా వున్నారు. జిల్లాలో శాసన సభ్యుల సందరినీ కూడగట్టుకొనివచ్చినందుకు తమకు మంత్రి పదవి లభిస్తుందని శ్రీ జి. బుచ్చయ్య చౌదరి ఆశాభావంతో వున్నట్లు చెబుతున్నారు, కాకినాడ శాసన సభ్యుడు శ్రీ ముద్రా గోపాలకృష్ణ వైశ్య ప్రతినిధిగా మంత్రి పదవిని ఆశిస్తున్నారు, అమలాపురం సభ్యుడు డా. పెద్ద సత్యనారాయణ నగరం సభ్యుడు శ్రీ ఉండ్రు కృష్ణారావు పేర్లు కూడా మంత్రి పదవుల పోటీలో వినిపిస్తున్నాయి.

విజయనగరం జిల్లా నుండి శ్రీ కోళ్ళ అప్పలనాయుడు పేరు వినిపిస్తోంది. మంత్రివర్గంలో చాల మంది యువకులకు, బలహీన, వెనుకబడిన వర్గాలకు మంత్రి పదవులు యివ్వాలని ముఖ్యమంత్రి అభిప్రాయంగా వున్నట్లు చెబుతున్నారు. గిరిజనులకు కూడా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యివ్వాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

పిరాయింపుదార్లను తిరిగి చేర్చుకోము: ఎన్టీఆర్ స్పష్టీకరణ

మద్రాసు, సెప్టెంబర్ 22:

శ్రీ భాస్కరరావు వర్గంలోకి పిరాయించిన శాసన సభ్యులను మళ్ళీ తమ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చెప్పారు.

ఇక్కడి అడయార్ కాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్సపొందుతున్న తన భార్య శ్రీమతి బసవతారకం ను చూడడానికి ఇక్కడికి విచ్చేసిన శ్రీ రామారావు విలేకరులతో మాట్లాడుతూ, తనవర్గం కారణంగా పదవులు వుంచినట్టు పార్టీ పిరాయించిన ఎం. ఎల్. ఏ. లు ఆరోపించారని. అయితే అది నిజం కాదని జనజీవనంలోని అన్నారు. "నన్ను నిందించినవారిని నేనెందుకు చేర్చుకోవా"లని ప్రశ్నించారు.

అయితే విదేయంగా వుండిపోదా తప్పుడు సలహాలవల్ల ఆవలకి వచ్చిన వారిని తిరిగిచేర్చుకొనే విషయాన్ని తెలుగుదేశం పరిశీలిస్తుందన్నారు, నాదెండ్ల భాస్కరరావు వర్గంనుంచి వెలువడికి వచ్చి ప్రస్తుతం ఇండిపెండెంట్లుగావున్న తె.దే. శాసనసభ్యులగురించి ప్రశ్నించగా. "వారిని నేను కొంతకాలం వుండనీయండి. వారు తాము నిర్దోషులమని నిరూపించుకోవలసి వుంది" అన్నారాయన.

తీవ్రవాదుల కాల్పుల్లో ఒకని మృతి

అమృత్‌సర్, సెప్టెంబరు 22

గురుదాస్‌పూర్ జిల్లా అత్వాల్ గ్రామములో శనివారం మధ్యాహ్నం స్కూటరుపై వచ్చిన ఇద్దరు తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక రెవెన్ అధికారి ఉద్యోగి మరణించగా మరో ఇద్దరు గాయపడ్డారు.

తీవ్రవాదులు స్కూటర్‌పై పారిపోయారు. పోలీసులు వారి కొరకు అన్వేషిస్తున్నారు.

భార్య వేదింపుతో భర్త ఆత్మహత్య

నాగపూరి, సెప్టెంబరు 22

కుటుంబ తగాదాలు, భార్య వేధింపుతో విసుగెత్తి సుమారు 40 ఏళ్ళ వ్యక్తి తన రెండవ భార్య, ఆమెకు కలిగిన నలుగురు పిల్లలతో సహా చెరువులో దూకి మరణించారు. ఈ ఆరుగురి శవాలను పోలీసులు బయటికి లాగారు.

ఆత్మహత్య గావించుకొన్న వ్యక్తి తన రెండవ భార్య, పిల్లలతో వేరే వుండేవారు. మొదటి భార్య విడిగా వుండేది. మొదటి భార్యతో పడకు తగాదా పడి పడి విసుగెత్తి చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండవ భార్య, తన పిల్లలను ఎత్తుకుని ఇద్దరు కలిసి దూకారు.

తిరుమలలో హోంమంత్రి

తిరుపతి, సెప్టెంబర్ 22:

రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ చెగొండి వెంకట హరిరామజోగయ్య, భార్యతో శనివారంనాడు తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొన్నారు.

టి. టి. డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.

నగరంలో కత్తిపోట్లకు మరొకరి బలి: పగటి కర్ఫ్యూ సడలింపు

హైదరాబాదు, సెప్టెంబరు 22:

నగరంలో సాగుతున్న మరణహోమంలో శనివారం రాత్రి మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దీనితో మృతుల సంఖ్య 21 కి పెరిగింది.

మాసీఎస్‌నగరి పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి 10 గంటలకు కర్ఫ్యూ అమలులోకి రావలసున్న తరుణంలో కత్తిపోట్లకు ఒక వ్యక్తి మరణించాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.

శవయాత్రలో పాల్గొంటున్న వారు కొందరు ఒక ప్రార్థనా స్థలం ముందు ఏదో వివాదాలు చేశారనే కారణం పై ఈ కత్తిపోట్లు ప్రారంభమైనాయని పోలీసులు చెప్పారు.

పాతబస్తీ అంతటా, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఆదివారం నాడు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకూ కర్ఫ్యూసడలిస్తున్నట్టు సిటిపోలీస్ కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు శనివారం సాయంత్రం చెప్పాడు.

దాదరీ ఘాట్ పోలీసుస్టేషన్ పరిధిలోని అజమ్‌పురాలో మరొక వ్యక్తి శనివారంరాత్రి కత్తిపోట్లకు గురయి నాడని పోలీసులు చెప్పారు.

పరిధిలోని పోలీసు ఉప్పల్‌వాడీకాలుల సమీక్షించారని, ఆదివారం సగటిపూట కర్ఫ్యూ సడలించాలనే నిర్ణయంలో మార్పులేదని శనివారం అర్ధరాత్రి కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు విలేకరులకు చెప్పాడు.

నగరంలో పలుప్రాంతాల్లో కర్ఫ్యూకి విరిచిరి అల్లర్లు అణచకపోవడం దురదృష్టకరమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు

ప్రజలలో ధైర్యం నెలకొల్పడానికి అన్ని వర్గాల నాయకులు ఆయా ప్రాంతాల్లో శాంతి యాత్రలు నిర్వహించాలని ఆయన కోరాడు

కర్ణాటకలో చెన్నారెడ్డి

హైదరాబాదు, సెప్టెంబరు 22:

నేషనల్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షులు శ్రీ యం చెన్నారెడ్డి అక్టోబరు ఒకటవ తేదీన మైసూరులో తమ పార్టీ కర్ణాటక విభాగం రాష్ట్రస్థాయిసదస్సు ప్రారంభిస్తారు. మైసూరులో పార్టీ కార్యాలయాన్ని కూడా తేదుస్తారని యన్ డి.సి విడుదల చేసిన పత్రికలలో తెలిపారు.

భవనం విజ్ఞప్తి

నగరంలో అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో శాంతి, భద్రతలు కాపాడుటానికి కఠిన చర్యలు తైకొనాలని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నగరంలో పలుప్రాంతాల్లో కర్ఫ్యూకి విరిచిరి అల్లర్లు అణచకపోవడం దురదృష్టకరమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజలలో ధైర్యం నెలకొల్పడానికి అన్ని వర్గాల నాయకులు ఆయా ప్రాంతాల్లో శాంతి యాత్రలు నిర్వహించాలని ఆయన కోరారు.

అమ్మాయి పైకాల్పులుజరిపిననాగాలాండ్ జైళ్ళ మంత్రి కోన్‌సాక్ అరెస్ట్, రాజీనామా

కోహిమా, సెప్టెంబర్ 22:

నాగాలాండ్ జైళ్ళ, సహాయ పునరావాసశాఖామంత్రి శ్రీ యోక్‌కొన్‌కొన్‌సాక్ రాష్ట్రంలోని ఇండిగాకాంగ్రెస్ మంత్రి వర్గంనుంచి రాజీనామా చేశారు.

ఇక్కడికి 15 కి. మీ. దూరంలోగల దిమాపూర్‌లోని పి. డబ్ల్యు. డి. కాలనీలో ఒక అమ్మాయిపై కాల్పులు జరిగిన నేపథ్యంలో మంత్రి పదవులు వుండవన్న ఆరోపణపై ఆయన రాజీనామా చేశారు.

మంత్రి శుక్రవారం రాత్రి పి.డబ్ల్యు. డి. కాలనీ గుండా కారులో వెళుతుండగా కొందరు అమ్మాయిలు, అమ్మాయిలు కారును చుట్టుముట్టి రాళ్ళు విసిరారనీ, అందులో మంత్రికాకుండగా తనపై దాడి జరుగుతున్న వారిని తరిమి వేశారనీ, ఆ సందర్భంగా ఒక అమ్మాయి మంత్రి గారిచేత చిక్కిందనీ అధికారవర్గాలు వెల్లడించాయి.

ఆ అమ్మాయిని మంత్రి మండి పడి పంపటానికి అంతకుముందు పారిపోయిన అమె స్నేహితులు తిరిగి వచ్చారనీ, అప్పుడు మంత్రి తన పిస్టల్‌ను ఉపయోగించగా ఒక అమ్మాయి గాయపడిందనీ తెలిసింది. గాయపడిన అమ్మాయిని హాస్పిటల్లో చేర్చారు, ఆపరేషన్ తరువాత అమె ప్రమాదస్థితి నుండి బయట పడిందని తెలుస్తున్నది

ఈ సంఘటన తరువాత పోలీసులు మంత్రిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీ కోన్‌సాక్ రాజీనామాను అమోదించడంతో మంత్రివర్గానికి రాజీనామా చేశారని ముఖ్యమంత్రి శ్రీ జమీర్ వెల్లడించారు.

ఇండిపెండెంటుగా గెలిచిన శ్రీ కోన్‌సాక్ ఇం.కాం.లో చేరి ఆ తరువాత మంత్రి అయ్యారు.

శాసనసభ నిర్వహణ తీరుపై రాష్ట్రపతికి నాదెండ్లవర్గం పిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 22:

ఈ నెల 20వ తేదీన రాష్ట్ర శాసన సభ కార్యక్రమాలు నిర్వహణలో పలు పతి ఏ విధంగా వివలపలుబడింది రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి వివరించడానికి శ్రీ నాదెండ్ల నాయకత్వం లోని తెలుగు దేశం పార్టి ప్రతినిధి వర్గం ఆదివారం ఇక్కడి నుండి ఢిల్లీ న్యూఢిల్లీ వెడుతోంది.

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు తంగి సత్యనారాయణ, పంగం రెడ్డి సత్యనారాయణ, ఎం. కిషన్ రావు, ఎస్. వి. సుబ్బారెడ్డి, శ్రీమతి త్రిపురాన వెంకటరత్నం వుంటారు. వీరు రాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని కల్సుకొని వినతి పత్రాలు సమర్పిస్తారని, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు శనివారం సాయంత్రం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 55 ఏళ్ళనుండి 58 ఎండ్లకు పెంచుతూ మీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పునఃపరిశీలిస్తామని చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందని కోరగా, తాను ముఖ్యమంత్రిగా విధాన నిర్ణయం తీసుకున్నానని, లోగడ డాక్టర్ చెన్నా రెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా కూడా ఇదే నిర్ణయంలో భాగస్వామినని, శ్రీ భాస్కరరావు పదులు చెప్పారు.

"శ్రీమతి గాంధి శ్రీ భాస్కరరావుకు బలిపశువును చేసింది" అని డాక్టర్ చెన్నారెడ్డి ఒక పత్రికా గోష్ఠిలో చేసిన వ్యాఖ్య గురించి శ్రీ భాస్కరరావుదృష్టికి తేగా "బలిపశువుగా ఉపయోగపడే అవకాశం నేను కాను నన్ను ఎవరూ బోల్తా కొట్టించలేరు. ఏవియేర్ రాజకీయ వేత్తలు, జాతీయ నాయకులను నేను ఎప్పుడూ గౌరవిస్తాను" అని అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు నాయకత్వాన గల తెలుగుదేశం పార్టీ, వామపక్షాల పార్టీ విధి తీసుకోడానికి అనుమతింతరాదని ఇక్కడి ఆంధ్రనగర్‌లోగల స్టేట్‌బాంక్ ఆఫ్ హైదరాబాద్ శాఖకు లేఖ వ్రాసినట్లు శ్రీ భాస్కరరావు తెలిపారు.

శ్రీ ఎన్. టి. రామారావు పొరపాట్లు చేశారేగాని, దేశద్రోహం చేయలేదని, శ్రీ రామారావు ఎవరినీ విశ్వసించరని, నమ్మరని, సి. జె. పి. మాత్రం నమ్ముతారని శ్రీ భాస్కరరావు అన్నారు. శ్రీ రామారావు ఇప్పటికీ శాసన సభ్యులను నమ్మడం లేదని మాజీ మంత్రి శ్రీ ఎం. కిషన్ రావు అన్నారు ముఖ్యమంత్రి, పార్టి సభ్యులు ఒక కుటుంబంగా మెలగాలని, శ్రీ రామారావులో అటువంటి దృక్పథం లేదని, డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గంలో అంతర్గతకుంపటిగా మారిన వారని శ్రీ భాస్కరరావు అన్నారు.

తన రాజకీయ అజ్ఞానాన్ని శ్రీ భాస్కరరావు అనగా తీసుకున్నారని మద్రాసులో శ్రీ ఎన్. టి. ఆర్. చేసిన వ్యాఖ్యను శ్రీ భాస్కరరావు ఖండించారు. "శ్రీ రామారావు దుష్ట స్వభావం తెలుసుకోలేని అజ్ఞానులను మేము, అధికారంకాకి వచ్చిన మర్నాడే అల్లుడిచే పార్టి పిరాయింపు చేయించి తె. దే. పార్టి లోకి తీసుకు రావడం రాజకీయ అజ్ఞానమా? ఎన్. టి. ఆర్. అంటే స్వార్థపరుడు, కపటి ప్రపంచంలో లేదు. ఒక వ్యక్తి ద్రోహం చేశాడంటే అర్థం వుంది. ఒకే సారి 91 మంది ద్రోహం చేయగలరా? శ్రీ రామారావు రాజకీయ వేత్తలకు రాజకీయవేత్త." అని శ్రీ భాస్కరరావు చెప్పారు.

"పార్టి ప్రారంభమైన మర్నాటి నుండి శ్రీ రామారావు

ఎన్.టి.ఆర్.కు బిజూ అభినందనలు

భువనేశ్వర్, సెప్టెంబరు 22:

అసెంబ్లీలో బలాబల పరీక్షలో విజయం సాధించినందుకు, ఆయన పార్టీ అభ్యర్థి కొత్త స్పీకర్‌గా ఎన్నికైనందుకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును అభినందిస్తూ జనతా పార్టీ నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ ఒక టెలిగ్రాం పంపారు.

గాంధీనగర్, సెప్టెంబర్ 22:

ప్రతిపక్షానికి చెందిన ఒక ఎం. ఎల్. ఏ. ను తన వైపు ఫిరాయించేందుకు అధికారపక్షం ప్రోత్సహించనందుకు నిరసనగా ప్రతిపక్షం వారు 20 మంది గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ సోలంకి ఇంటి ముందు ధరణా జరిపారు.

'ఓ. యు. కాంపస్‌లో సెక్యులర్ వాతావరణాన్ని కాపాడండి'

హైదరాబాదు, సెప్టెంబరు 22:

ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్‌లో సెక్యులర్ వాతావరణాన్ని కాపాడండని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి. డి. యు. యు) జంటనగరాల శాఖ కార్యదర్శి శ్రీ కె. గోవర్ధనరెడ్డి, రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్. ఎస్. యు) జంటనగరాల శాఖ కార్యదర్శి శ్రీ సి. కాంతిసాగర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వారు తమ ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు: "కొంతమంది యోధోన్మాదులు ఓ. యు. క్యాంపస్‌లో మత కల్లోలాలను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. బక్రీద్ సందర్భంగా ఒక వర్గంవారు క్యాంపస్‌లోని పాతబస్తీ ప్రాంతంలో ఒక దర్గాను కొత్తగా సృష్టించారు. దీనికి స్థలం కావాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వర్గంవారు పాత పి. జి. హాస్టల్ దగ్గరగల మసీదు ప్రక్కగా శివలింగాన్ని పెట్టి "శివుడు వెలిశాడు" అని ఒక పెంటు వేసి భజనలు చేయడం మొదలుపెట్టారు. అమాయక జనం ప్రజలు పూజలు చేస్తున్నారు.

ఈవిధంగా విద్యార్థుల్ని విడగొట్టడానికి మతోన్మాదులు క్యాంపస్‌లో నెలకొనివున్న వాతావరణాన్ని కలుషితపరచడానికి నిరసనగా పి. డి. ఎస్. యు., ఆర్. ఎస్. యు. లకు చెందిన విద్యార్థులు దాదాపు 100 మంది వి. సి. దగ్గరకు ఊరేగింపుగా వెళ్ళారు. కొత్త దర్గాకు, శివలింగానికి స్థలం కేటాయించవద్దని, వాటిని తొలగించాలని, అలాగే ఇంతవరకు క్యాంపస్‌లో ఉన్న దేవాలయాలను, మసీదులను కట్టడానికి భావించి వాటిల్లో మతపరమైన కార్యక్రమాలు నిర్వహించకుండా చూడాలని డిమాండ్ చేశారు.

మతోన్మాదులు సృష్టిస్తున్న గందరగోళంలో పడి మతివాద విషపు కోరలకు చిక్కకుండా జాతీయ వర్ధతులో ఆలోచించాలని, క్యాంపస్ అనుకూ యున్న సెక్యులర్ వాతావరణాన్ని కాపాడాలని, మతోన్మాదుల నాటకాల్ని బట్టబయలు చేయాల్సిందిగా విద్యార్థి లోకానికి, అధ్యాపక వర్గానికి, తదితర మేధావులకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం అని వారు అన్నారు.

టీచర్ల ధరణా

హైదరాబాదు, సెప్టెంబరు 22:

కంటోన్మెంటు, మల్కాజిగిరి ప్రాంతాల టీచర్ల సచివాలయం ముందు నేడు ధరణా ప్రారంభించారు.

వారి ధరణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, వారి అక్రమ జనిలీల సమస్యను పరిష్కరించాలని శ్రీ ఎ. శ్యామసుందర్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డిజిల్లా తరివర్ అధ్యక్షులిచ్చి వచ్చిన అవినీతి అరోపణలను వెంటనే లోకాయుక్తకు సంపాదించి కంటోన్మెంటు స్కూళ్ళను హైదరాబాదు అర్బన్ డి. ఇ. వో. కు అప్పగించాలని కూడా ఆయన కోరారు.

పద్మా ఆర్ట్ థియేటర్స్ దశమ వార్షికోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 22:

ఇటీవల రవీంద్ర భారతిలో "పద్మా ఆర్ట్స్ థియేటర్" దశమ వార్షికోత్సవం జరుపుకుంది. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత, శ్రీ ప్రకాశ్ ఆర్ట్స్ ప్రొ. ఎన్. అధినేత శ్రీ కె. రాఘవ గత పది సంవత్సరాలుగా యీ సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు. సంస్థ అధ్యక్షులు శ్రీ పి. బాలయ్య స్వాగతం పలికారు. అధికార భాషా సంఘ ప్రత్యేక అధికారి శ్రీ గోవిందరాజు రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. ప్రముఖ అనువాదకులు కార్యదర్శి శ్రీ ఎస్. వి. రమణరావు, శ్రీ వి. గోపాలరావు ప్రసంగించారు. పద్మా ఆర్ట్స్ థియేటర్ వారి ప్రత్యేక సంచిక "దశమి" శ్రీ వి. కాశీరెడ్డి (స్థానిక న్యాయవాది) చే ఆవిష్కరింపజేయబడింది.

సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

సికింద్రాబాదులో మానసిక, వికలాంగ బాలల ప్రత్యేక శిక్షణా కేంద్రం "ది హైదరాబాద్ స్పెషల్ స్కూల్" వారికి యథాశక్తి సాయపడేందుకు యీ కార్యక్రమం ఏర్పాటుచేశారట. సంస్థాపకుడు, గౌరవ దర్శకుడు డా॥ కె. భాను మంజాపుకి త్వరలో యీ సొమ్మును అందజేస్తారు.

ఈ సందర్భంగా శ్రీ వీరక నూర్యారావు చే రచింపబడిన నాంమిక నాటిక "అంతా ఒక్కటే" శ్రీ ఆంధ్ర సాంబమూర్తి దర్శకత్వంలో ప్రదర్శించారు. శ్రీ అర్. బుల్లెయ్య "విశ్వామిత్ర" ఏక పాత్రాభినయం చేశారు. కళాకారులకు శ్రీరాఘవ మొమెంటోలు బహూకరించారు.

వానలకోసం లక్ష బిల్వార్చన

అనంతపురం, సెప్టెంబరు 22:

అనంతపురం పట్టణమున వర్షాభావము ఏర్పడినందున అగ్నివైశ్య సంఘము, అయిల్ మిల్లర్లు రంగని యిటీవల శ్రీ కాశీ విశ్వేశ్వర విశ్వనాథేశ్వరాలయంలో సహస్ర ఘటాభిషేకం లక్ష బిల్వార్చన చేయించారు. సుమారు 40 మంది వేద బ్రాహ్మణులు పాల్గొన్నారు. వచ్చిన వారందరికి భోజనాలు పెట్టారు. బ్రాహ్మణులను సత్కరించారు.

ఆదివారం రేస్ కార్డ్

హైదరాబాదు, సెప్టెంబరు 22:

ఆదివారం జరిగే 20వ రోజు రేసుల ఎంపికలు, వివరాలు:

1 వ రేసు:

1400 మీ. క్లాస్ 6 బి. 10.30 కి

1. అర్జున్ గుడ్ లక్ సగేష్ 10
2. ఎలిగెంట్ ఎంటర్ ప్రైస్ సతీష్ 60
3. పోలీగ్రాఫ్ మహ్మద్ యూనస్ 57
4. సపిద్ ఫ్రిగేడ్ 56 స్నర
5. ఖాన్ బహదూర్ యూసుఫ్ ఖాన్ 55 స్నర
6. టీస్ లాఫెటే కోటా 60స్నర
7. పనోరంజన్ మునవర్ 48
8. గ్రేట్ సీర్ మోహన్ 46 స్నర

2 వ రేసు:

1200 మీ. క్లాస్ 5 ఏ: 4 ఏళ్ళు అపైగువారు 11 గం. కి

(భారత జాకీలు మాత్రం)

1. మాజిక్ కింగ్డం నెట్టో 60
2. సవన్ స్పిరిట్ రహమాన్ 59
3. రెడ్ అలర్ట్ మహ్మద్ యూనస్ 59
4. గేవర్డ్ బ్రూ సురేష్ 58 స్నర
5. రాయల్ మాచ్ రవివంజ్రన్ 56
6. దికమాండింగ్ బోయ్ ఫ్రిగేడ్ 52 స్నర
7. లాస్ట్ టాంగో మునవర్ 52స్నర

3 వ రేసు:

1600 మీ: క్లాస్ 5 ఏ: 4 ఏళ్ళు అపైని 11.30 కి

(భారత జాకీలు మాత్రం)

1. నోబులు జ్యూరీ-సురేష్. 10
2. యంగ్ కర్ణ-రహమాన్-57 1/2
3. క్యాపిటల్ హాటింగ్-57 1/2
4. ధాన్వెలర్-ఎల్. డి. సిల్వా-57
5. కివ్వస్-జాకోబ్-56 1/2
6. టిక్టాక్-ప్రభాన్-55
7. రాక్ పైక్-సెబాస్టియన్-54
8. వన్ పైన్డ్-నెట్టో-53
9. షాలిమార్-మునవర్-49
10. బ్రాలాస్-మోహన్-48 1/2

4 వ రేసు:

1000 మీ క్లాస్ 4. 15 కి

1. కోర్ ప్రేమీ-పాల్-60
2. మైకలర్స్-ఎల్. డి. సిల్వా-60
3. రాంగ్ కన్సార్ట్-అట్కిన్-59
4. గోల్డ్ డాలర్-మహ్మద్ యూనస్-58
5. హిమ్మత్ బాలా-ఎల్. మార్షల్-57 1/2
6. లారెగా-ఫ్రిగేడ్-57
7. ఆస్ట్రోకింగ్-మాత్యూస్-59 1/2
8. ప్రిన్స్ సాంగ్-రవివంజ్రన్-50 1/2
9. మిల్ రిస్-బి. శంకర్-49 1/2
10. ఇంపులీ వ్యూస్-సతీష్-48

5 వ రేసు:

12 మీ. క్లాస్ 2: 12 30 కి

1. సిరి సార్ - సెబాస్టియన్ - 60
2. ఓపెన్ ది డోర్ - సతీష్ - 59
3. గోల్డెన్ బేబీ - ఎల్. డి. సిల్వా 58 స్నర
4. మోంటిజూమా - రహమాన్ - 58 స్నర
5. అనామ్ - అట్కిన్ - 58
6. అటార్నీ జనరల్ - మాత్యూస్ - 54
7. బడియలిస్ట్ - కాస్వే - 54
8. కార్నారల్ పాడి - ఎల్. మార్షల్ 52 స్నర
9. ప్రైడ్ స్టార్ - మహ్మద్ యూనస్ 51 స్నర
10. వండ్ర్ లీడర్ - జాన్ స్టన్ - 49 స్నర
11. టీప్టన్ - బి. శంకర్ - 46 స్నర
12. క్రాంతి - మోహన్ - 46 స్నర

6 వ రేసు:

1200 మీ. క్లాస్ 8: 1 కి

1. మాస్ ఆఫ్ విజన్ - నెట్టో 60
2. బకాబర్ - మాత్యూస్ - 56 స్నర
3. బియాండ్ తంపేర్ - సెబాస్టియన్ 50
4. మైటీ దాలెంజ్ - మోహన్ 49
5. స్వీనాప్ ది టాస్ట్ - కోయా -49
6. మెజస్టిక్ రాక్ - బి. శంకర్ - 46
7. అలిక్ - జాన్ స్టన్ - 46
8. వోలెంట్ విక్సెన్ - మునవర్ - 45

జాక్ పాట్: 2, 3, 4, 5, 6 రేసులు

ట్రిబుల్: 4, 5, 6 రేసులు

తినాలాలు: 3, 5, 6 రేసులు.

ఎంపికలు

1వ రేసు: 1. జీన్ లాఫేటే 2. పోలీగ్రాఫ్

2వ రేసు: 1. గాడర్డ్ బ్లూ 2. రాయల్ మాచ్

3వ రేసు, 1. యంగ్ కర్ణ 2. సోబుల్ జూరీ

4వ రేసు: 1. మైకలర్స్ 2. రెడ్ ప్రేమీ

5వ రేసు, 1. బడియలిస్ట్ 2. బకాబర్

6 వ రేసు: 1. క్వీన్ ఆఫ్ ది ఈస్ట్ 2. బకాబర్ 3. బియాండ్ తంపేర్

డెస్ బెస్ట్: బడియలిస్ట్

మెట్రిక్, పి. యు. సి. పరీక్షలు వాయిదా

విశాఖపట్నం, సెప్టెంబరు 22:

ఈ నెల 26 న ప్రారంభం కావలసి వున్న మెట్రిక్, పి. యు. సి. పరీక్షలు 26 వ తేదీకి వాయిదా పడినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీ పి. హనుమంతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

టెలిఫోన్ బూత్‌కై విజ్ఞప్తి

దర్శివరం, సెప్టెంబరు 22:

ఇక్కడ కొత్తపేటలో దాదాపు 14 వేల మంది జనాభా వున్న రామనగర్ తదితర ప్రాంతాల చేనేత కార్మికుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్ పోస్టాఫీసులో ఒక టెలిఫోన్ బూత్ సౌకర్యం కల్పించాలని తపాలా శాఖాధికారులకు జనరల్ ఎన్. ఎఫ్. ఐ. ఆర్. జనరల్ కౌన్సిల్ మాజీ సభ్యుడు శ్రీ టి. రాజు విజ్ఞప్తి చేశారు. (కం)

డా॥ అక్కినేని షష్టిపూర్తి ఉత్సవ సందర్భంగా ఆయన ప్రముఖ "ఈలపాట" కళాకారులు శ్రీ కె. శివప్రసాదును శాలువతో సత్కరించారు.

అథ్లెటిక్స్‌లో భారత్‌కు మూడు బంగారు పతకాలు

బాంబాయి, సెప్టెంబరు 22: ఇక్కడ జరుగుతున్న తొమ్మిదవ ఆసియా క్రీడల్లో అథ్లెటిక్స్‌లో భారత్‌కు మరో మూడు స్వర్ణపతకాలు లభించాయి.

జావెలిన్ త్రో పందెంలో గుర్నామ్‌సింగ్ 68.48 మీటర్ల దూరం విసిరి స్వర్ణ పతకం సాధించాడు. పటీస్ అలీ (భారత్)కి రజతపతకం లభించింది. పాకిస్థాన్‌కుచెందిన మొహమ్మద్ నసీర్‌కు కాంస్య పతకం లభించింది.

షాట్‌పుట్ పందెంలో 23 సంవత్సరాల ఇక్బాల్‌సింగ్ భుజగుండును 16.61 మీటర్ల దటరం విసిరి స్వర్ణపతకం గెలుచుకున్నాడు. భారత్‌కు చెందిన జబలీ సింగ్ (16.12 మీటర్లు) కు రజత పతకంలభించింది.

4 100 మీటర్ల రిలే పరుగు పందెంలో భారత్‌కు చెందిన లిజీవర్గీస్, అశ్వనీ నాగప్ప, సనిజబ్రోనెవ్, సైనీ అబ్రహాం గెలుపొంది, భారత్‌కు మరొక స్వర్ణ పతకం సాధించారు. శ్రీలంకకు రజత పతకం, బంగ్లాదేశ్‌కు కాంస్య పతకం లభించాయి.

పురుషుల 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో స్వర్ణ పతకాన్ని పొందే అవకాశాన్ని భారత్ జారవిడుచుకుంది. అభిక్షణాలలో ఆపంద్ షెట్టీ మువుర్వాలకు బాటన్ అందించడంలో తొట్రుపడ్డాడు. దీనితో భారత్ తృతీయ స్థానంలోకివెళ్ళింది. బంగ్లాదేశ్‌కు స్వర్ణ పతకం, శ్రీలంకకు రజత పతకం లభించాయి.

హైజంప్ పందెంలో సనోత్‌కు తొలి స్వర్ణ పతకం లభించింది.

వైకుంఠపుమారథాన్ 2 గంటల 27 నిముషాల 10 సెకండ్లలో గుర్నామ్‌సింగ్ చేరుకున్నాడు. లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్ పోటీలలో ఇతడు 46వ స్థానం సంపాదించాడు. రజత పతకం కూడా సనోత్‌కు దక్కింది. భారత్‌కు చెందిన తోగేందర్ సింగ్‌కు కాంస్య పతకం లభించింది.

బీరూట్‌లో దాడికి దౌర్జన్యవాద ఉద్యమమే కారణం: రీగన్

వాషింగ్టన్, సెప్టెంబరు 22:

ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న దౌర్జన్యవాద ఉద్యమమే బీరూట్‌లో అమెరికా దౌత్య కార్యాలయంపై దాడికి బాధ్యులని అమెరికా అధ్యక్షులు శ్రీ రీగన్ ఆరోపించారు. ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం వీలయినంతా చేస్తోందన్నారు. అయినా ఒక చిన్న రంధ్రంలో ప్రాణుతూ వెళ్ళడం సాధ్యం కాదన్నారు. బీరూట్ దాడిని వర్ణిస్తుండగా ఆయన దాలా ఆవేదనతో వున్నట్లు కనుపించారు. బీరూట్ అనుపత్రికలో వున్న రాయబారి రిజినాల్డ్ బార్తలోమ్‌తో అధికారులు మాట్లాడారని శ్రీ రీగన్ చెప్పారు.

రెజినాల్డ్‌కు స్వల్ప గాయమయిందని, ఆయన అనుపత్రికి నడిచి వెళ్ళారని అన్నారు. పాలాపంది మరణించారని, గాయపడ్డారని వార్త అందించని చెప్పారు.

హైదరాబాదు, సెప్టెంబరు 22:

మాజీమంత్రి శ్రీ పి. రామస్వామి ఆధ్వర్యంలో హైదరాబాదులోని మంషేర్ గంజ్, లంగర్ హౌస్, గాంధీ నగర్, సుల్తాన్‌షాహి, గౌలిపురా ప్రాంతాలలోని ప్రజలకు 11 బస్తాల బియ్యం శుక్రవారం ఉచితంగా పంచబడ్డాయి.

EDUCATIONAL

ఆల్లోపతి, ఆయుర్వేదిక్ చదివి DAMP-DIMS & Govt RMP పొందిన వారలు ఏ జిల్లాలోనైన శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు చేయవచ్చును. పొంతంగా "క్లినిక్" నడపడానికి బ్యాంకు ద్వారా రు. 5 వేల బుణసౌకర్యబడును. B.A.M.S యూనివర్శిటీ గ్రేడ్ కోర్సు పూర్తిచేసినవారలు ప్రభుత్వపు పెడికల్ ఆఫీసర్లు గాచ్చును. వైద్యారోగ్యశాఖ గలవారలు పైడిగ్రీలు RMP పొందవచ్చును. ధరఖాస్తు కై రు. 10 ఎం. ఒ. చెయండి. ప్రిన్సిపల్, గాంధీ మెడికల్ కాలేజి, విజయవాడ82.

పబ్లిక్ నోటీసు

(బహిరంగ ప్రకటన)

మున్సిఫ్ కోర్టు, గౌరిబిదనూరు, కోలారు జిల్లా, కర్నాటక.

డి.ఎస్- నెం. — 103/84.

వాది— అనం చిన్నారెడ్డి.

ప్రతివాది— ఎల్. వి. ఎస్. ప్రసాద్.

ఈ పబ్లిక్ నోటీసుద్వారా తెలియపరచడమేమనగా — కృష్ణా జిల్లా, విజయవాడ తాలూకా, మాచవరం, చుట్టుగుంట పరియాలో ఈక్రింది హద్దుల మధ్య సర్వే నెంబరు 14 లో గల భూమి స్వర్గీయ అబ్దుల్ రషీద్ వారసులైన శ్రీమతి మరియంబీ, శ్రీమతి హాజిరా బేగంలకు చెందినది. ఈ భూమికి హద్దులు :

తూర్పు: అబ్దుల్ అహద్ భూమి.

పడమర: బెజవాడ డొంక (పిడి)

ఉత్తరం: సర్వేనెంబరు 15లోని గవర్నమెంటు భూమి.

దక్షిణం : ఏలూరు రోడ్డు.

ఎల్. వి. ఎస్. ప్రసాద్, ఇంకా ఇతరులు, బలవంతంగా, ఈ భూమిలో ఉన్న అడ్డే వాళ్లను తరిమివేసి, భూమి ఆక్రమించారు.

ఈ భూమిలో బలవంతంగా ప్రవేశించిన వారందరికీ తెలియ జేయడ మేమనగా ప్రతివాదికి, ఆతని వారికి వ్యతిరేకంగా మున్సిఫ్ కోర్టు, గౌరీ బిదనూరు, కోలారు జిల్లా, కర్నాటకలో దావా వేయడ మైనది. ఇంకా, పై వివరించిన భూమిని ఎవరూ కొనరాదనియు, ఆ భూమికి సంబంధించి ఎట్టి లావాదేవీలు పెట్టుకోవలదనియు అందరికీ తెలియ జేస్తున్నాము.

మునిస్వామిరెడ్డి,

గౌరీబిదనూరు, వాదితరఫున అడ్వకేటు.

18.9.84 గౌరీబిదనూరు—561208

కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్

ఆంధ్ర మహిళా సభ

యూనివర్సిటీ క్యాంపస్,

హైదరాబాదు-500007

ఈ క్రింది ఉద్యోగాలకుగాను రు. 5 చెల్లించి కాలేజి ఆఫీసునుండి పొందిన నిర్ణీత పారములలో శ్రీ అభ్యర్థినుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. సరియైన విధంగా పూర్తిచేసిన దరఖాస్తులు రూ. 10లకు డిమాండు డ్రాఫ్టుతో పాటు 1984 అక్టోబరు 10 నాడు లేదా అంతకు ముందుగా ప్రిన్సిపాల్, కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్, ఆంధ్ర మహిళా సభ, యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాద్-500007 వారికి చేరునట్లు పంపాలి. దరఖాస్తు పారం పోస్టుద్వారా పొందగోరువారు స్వంత చిరునామాగలిగిన కవరును (23x10 సెం.మీ.) సరిగా స్టాంపులు అంటించి — అర్జినరీ లేదా రిజిస్టర్డ్ పోస్టునకు— పంపవలెను.

1) పిజికల్ సైన్సు మెథడాలజీ నందు లెక్చరర్.

అర్హతలు: సంబంధిత సబ్జెక్టునందు మాస్టర్స్ డిగ్రీ అనగా ఎం.ఎస్.సి. ఫిజిక్స్ (లేదా) కెమిస్ట్రీతోపాటు ఎడ్యుకేషనునందు ఎం ఇడి. మరియు ఎంఫిల్ వుండి 55% మార్కులకు తగ్గకుండాను లేదా థిర్డ్ గ్రేడ్ పొంది యుండాలి: ఎం. ఇడి థ్యాయిలో సంబంధించిన మెథడాలజీనందు స్పెషలైజేషన్‌తోగల అభ్యర్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ ఉద్యోగం షెడ్యూల్డుకులాలవారికి రిజర్వు చేయబడింది. అయితే తగిన అభ్యర్థినులు లభ్యం కాని పక్షంలో యితర వర్గాల వారిచే భర్తీ చేయబడును.

గమనిక:— ఇంటర్వ్యూముందు 12-8-84 నాటి ప్రకటనకు సంబంధించి దరఖాస్తు చేసియున్నవారు మరల దరఖాస్తు చేయనవసరం లేదు.

2) ఎరీ చుయల్ హుడ్ ఎడ్యుకేషన్ నందు పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమా నందు లెక్చరర్ ఉద్యోగాలు.

i) ఎం.ఎస్సి/ ఎం.ఏ (హోం సైన్స్) తోపాటు ఎడ్యుకేషనునందు మాస్టర్స్ డిగ్రీ— ఎం ఎస్సి. స్థానమునందు న్యూట్రిషన్/ చయిల్డు డెవలప్మెంటునందు స్పెషలైజేషన్ గలవారికి ప్రాధాన్యత.

ii) జువాలజీ / బోటనీ / కెమిస్ట్రీ నందు ఎం.ఎస్సి/ లేదా సోషియాలజీ/సోషియల్ సైన్సునందు ఎం ఏ. కల్గి వుండి ఎడ్యుకేషన్‌నందు మాస్టర్స్ డిగ్రీ. ఎనిమిదవ క్లాసు సైన్సునందు స్పెషలైజేషన్ కోరబడినది.

iii) ఎం.ఏ తో ఎడ్యుకేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ గల్గివుండి, కిండర్ గార్టెన్, నర్సరీ లేదా మాంటిసోరీ మెథడ్స్ నందు శిక్షణ.

(సం) ఎల్. బి. దేశ్‌పాండే,

ఆనరరీ కరెస్పాండెంట్,

కాలేజి అఫ్ ఎడ్యుకేషన్,

ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదు.

పత్రికా మిత్ర

పడుచు కావలెను

ఉన్నత కుటుంబంనకు చెందిన, బ్యాంకులో పనిచేస్తున్న, తెల్లని అందమైన 25 సంవత్సరాల బ్రాహ్మణ, వెలనాటి వైదికి శాఖకు చెందిన పదువుకు 30సం, లోపు ఉన్న ఆఫీసర్/ డాక్టర్/ యింజనీరు కావలెను

వివరాలతో

బాక్సు నెం. 2546

C/o ఆంధ్రపత్రిక పబ్లిషర్స్

హైదరాబాదు-500029కు వ్రాయండి.

* * *

పడుపు కావలెను

బి.కాం.బి.ఇ.డి. చదివిన యాదవకుల యువకునకు బిఇడి చదివిన లేక జాబ్ చేస్తున్న యాదవకుల యువతి పడుపుగా కావలెను. కట్నం కానుకలు అవసరంలేదు. సంగ్రహ భేదం లేదు. వివరములకుబాక్సునెం. 171 C/oఆంధ్రపత్రిక, విజయవాడ-3

ఏజంట్లు కావలెను

కాలువలు వర్షింగులు. బ్లాంకెట్సు మఫ్లర్లకు ఏజంట్లు కావలెను. మందికమివన్.

Jindals & Co.,

Ludhiana-141001.

ఏజెంట్లు కావలెను

మా కాస్ట్లు బెడ్‌షీట్లకు అర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను. ఉచితపాంపిల్సు. Sree Seetha Textiles, Bhavani-638301, (T.N)

ఏజెంట్లు కావలెను

రబ్బరు స్టాంపు అర్డర్ల ప్రచారానికై ఏజంట్లు కావలెను. కమీషన్ 40 శాతం Subramanian, Velayutham Pillai, 2nd lane, Madurai-1.

పెండ్లి సంబంధములు

'బ్రాహ్మణకులం' అన్నీ శాఖలకు కావలసిన వధూవరుల వివరాలకు సరిమళ 'మ్యారేజ్ బిరోస్. ఎం. వరిమళ, జాదేపల్లి, మంగళగిరి తాలూకా గుంటూరు జిల్లా పిన్: 522501.

విద్య

ఏ వైద్యంలో అనుభవంగల బ్యాచిలరూ DIMSడిప్లమా అల్లోపతి DAMP గవర్నమెంటు RMP పొందవచ్చును. ఈ. 5/- ఎం ఓ. చేయండి. ప్రిన్సిపాల్, గాంధి మెడికల్ ఇన్‌స్టిట్యూట్, మద్రాసు-82

కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్

ఆంధ్ర మహిళా సభ

యూనివర్సిటీ క్యాంపస్,

హైద్రాబాద్ — 500 007

ఎర్లీ చెయిల్డుహుడ్ ఎడ్యుకేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సు

(ఉస్మానియా యూనివర్సిటీచే గుర్తింపబడినది)

1984-85 విద్యా సంవత్సరంలో ఎర్లీ చయిల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ యందు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సునందు పూర్తి సమయం కోర్సులో ప్రవేశము నిమిత్తము స్త్రీ అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్‌నందు యీ క్రొత్త కోర్సు ప్రప్రథమంగా ప్రవేశపెట్టబడుచున్నది. పై కోర్సునందు ప్రవేశించుటకు ఆసక్తిగల అభ్యర్థినులు రూ. 10 లను చెల్లించి 1984 సెప్టెంబరు 26 నుండి అన్ని పనిరోజులలోను ఉ. 10-00 నుండి మ. 1 గం. మరియు మ. 2 నుండి 3-30గంటల మధ్య కాలేజి ఆఫీసునుండి దరఖాస్తుపారములు స్వయంగా పొందవచ్చును. దరఖాస్తుపారాలు పోస్టుద్వారా పొందగోరేవారు ప్రిన్సిపాల్ వారి పేర్న రూ. 15/- లకు డిమాండు డ్రాఫ్టులు పంపుతూ, స్వంత చిరునామాగల కవరును (23x10 సెం.మీ.) పంపవలెను దరఖాస్తు పారాలు రిజిస్టర్డుపోస్టుద్వారా పంపబడును.

దరఖాస్తు పారములు సరిగా పూర్తిచేసి దానితోపాటు రిజిస్ట్రేషన్ రుసుము రు. 10 లను జతపర్చి కాలేజి ఆఫీసునకు తేదీ 10-10-1984 నాడు లేదా అంతకుముందుగా చేరునట్లు పంపాలి. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి హ్యూమానిటీస్/సోషియల్ సైన్స్/ సైన్స్/ హోం సైన్స్ నందు బాచిలర్ డిగ్రీ లేదా తత్సమానమైనది. ప్రీ-ఎయిడ్ మరీ సంస్థలో పనిచేయుచుండుట ఇష్టపడి చేయుటకు. ఇటువంటి సంస్థలను నిర్వహించుటకు యీ కోర్సు ఉద్దేశింపబడినది. ఇది స్త్రీల స్వయం ఉపాధికి ఫలవంతమయిన కార్యక్రమము.

(సం) కె. లక్ష్మి, ప్రిన్సిపాల్

MSTC Metal Scrap Trade Corporation Ltd.

(A Government of India Undertaking)

Regional Office (South)

Kudremukh Building, II Block, Koramangala, Bangalore 560 034

Phone: 576605 (5 lines) 578023 (Direct) Grams: KUDREORE

(విశాఖపట్నం స్టీలు ప్రాజక్టునకు అమ్మకం ఏజంట్లు)

ఫెరస్ మరియు యితర రకరకాలైన స్క్రాప్ అమ్మకం

టెండరు నోటీసు No. DT/VSP/TEND/11/84

1. ఈ క్రింద తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం స్టీలు ప్రాజక్టు స్థలంనుండి యీ క్రింద గల ఎం ఎస్ స్క్రాప్ మరియు యితర రకరకాలైన అయిటంల అమ్మకం కొరకు పేరు గల వ్యక్తులనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	అయిటం వివరణ	సుమారు పరిమాణం (మెట్రిక్ టన్నులలో)	ధరవతు సొమ్ము రూ.	ముగింపు తేదీ మరియు సమయం	స్థలం
1)	ఎం ఎస్ రౌండ్లు బార్స్ స్టీలు మరియు రిడ్ బార్స్ వగైరా (మిక్స్‌డ్) లకు చెందిన కట్ లెంగ్త్స్ (Cut Lengths)	1245	10000	15-10-84 నాడు మ. 2.30	స్టీల్ యార్డు
2)	ఎం ఎస్ చానెల్స్ యొక్క కట్ పీసెస్.	20	3000	-డిటో-	-డిటో-
3)	ఎం ఎస్ రైల్స్ యొక్క కట్ పీసెస్.	60	5000	-డిటో-	-డిటో-
4)	ఎం ఎస్ చానెల్స్, యాంగిల్స్, బీమ్స్ వగైరాకు చెందిన కట్ పీసెస్.	30	3000	-డిటో-	-డిటో-
5)	ఎం ఎస్ ప్లేట్ కట్టింగ్స్.	10	3000	-డిటో-	-డిటో-
6)	ఉపయోగించిన ఎం ఎస్ బాల్ స్ట్రిప్స్.	35	2000	-డిటో-	-డిటో-
7)	ఎం ఎస్ స్ట్రక్చరల్ స్క్రాప్ కట్ పీసెస్	100	5000	-డిటో-	-డిటో-
8)	ఉపయోగించిన / తిరస్కరించిన గాల్వనైజుడు కారిగేటెడ్ షీట్లు.	5	3000	-డిటో-	-డిటో-
9)	పనికిరాని సైజు (పలు రకాలైన సైజులలో)	197 సంబట్లు	1000	-డిటో-	-డిటో-
10)	పనికిరాని బ్యాటరీలు (పలురకాలైన సైజులలో)	59 సంబట్లు	500	-డిటో-	-డిటో-
11)	తిరస్కరించబడిన / పాలిపోయిన రిఫ్రాక్టరీ ఇటుకలు.	70	2000	-డిటో-	-డిటో-

2. టెండరు డాక్యుమెంట్లను టెండరుదారు ఒకటికి రు. 25/-లు నగదు / మనియార్డరు ద్వారా చెల్లించి (తిరిగియివ్వబడదు) 25-9-84 నుండి 12-10-1984 నాటి వరకు అన్ని పనిరోజులయందును ఉ. 11 గం. మరియు సా. 4 గం.ల మధ్య పై చిరునామాలో గల మెటల్ స్క్రాప్ ట్రేడ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎం ఎస్ టి సి) కార్యాలయంనుండి గాని లేదా యీ క్రింది తెలిపిన చిరునామాల వద్ద నుండి పొందవచ్చును. టెండరు నోటీసు వివరాలతోపాటు టెండరు డాక్యుమెంట్లు ఇచ్చిన అందుకోబడిన తర్వాత మాత్రమే పోస్టు ద్వారా టెండరు డాక్యుమెంట్లు ఆలోచించబడును. అయితే పంపిన తర్వాత టెండరు డాక్యుమెంట్లు రవాణాలో అలస్యమైనను, నష్టం వాటిల్లినను, లేదా అందకపోయినను ఎం ఎస్ టి సి బాధ్యత వహించదు.

ఎం ఎస్ టి సి — కలకత్తా — 27 F, ఆచార్య జగదీష్‌బోస్ రోడ్డు కలకత్తా-700020

ఎం ఎస్ టి సి — బొంబాయి — 607, రాహేజా సెంటర్, నారిమన్ పాయింట్, బొంబాయి-400021.

ఎం ఎస్ టి సి — ఢిల్లీ — 4 వ అంతస్తు, సుజేతా భవన్, 11-A, రోస్ అవెన్యూ లైన్, న్యూఢిల్లీ — 110002.

3. ఆసక్తి గల వ్యక్తులు మానేజర్ (స్టోర్స్), మెటల

వెంకటరత్నం ఎన్నికపట్ల సర్వత్రా హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 22 : గుంటూరు నియోజకవర్గానికి రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ నిమ్మకాయల వెంకటరత్నం రాష్ట్ర శాసనసభాపతిగా ఎన్నిక కావడంపట్ల గుంటూరులో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. సౌమ్యుడు, స్వచ్ఛపాపి, అలోచనా పరుడు, అనుభవజ్ఞుడయిన శ్రీ వెంకటరత్నం సాధారణ మనుషులకు అజాతశత్రువులకు అతీతంగా వ్యక్తిగా మొదటి నుండి పరిగణింపబడుతూ వస్తారు.

1972 శాసనసభ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి, గుంటూరు పట్టణంలో పరాకుటం లేని రాజకీయ పరిజ్ఞానంతో మంత్రి చేత్రోలు పాపయ్యనను ఓడించి చరిత్ర సృష్టించారు. 1978 ఎన్నికలలో జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ (ఐ)కి చెందిన శ్రీ జి. కొండారెడ్డి చేతిలో ఓడిపోయినప్పటికీ, తిరిగి 1983 ఎన్నికలలో అధికార తెలుగుదేశం అభ్యర్థిగా ఎంపికయ్యారు.

రాష్ట్ర శాసనసభ కార్యాలయాలలో మొదటి తరగా పనిచేయునప్పుడు గుంటూరుకు చెందిన న్యాయవాది శ్రీ పదిదల్లి వరదరాజులు తాత్కాలిక సభాపతిగా వ్యవహరించారు. తరువాత గుంటూరుకు చెందిన మరో న్యాయవాది శ్రీ జి. వెంకటరత్నం శాసనసభాపతిగా ఉన్నారు. తిరిగి నేడు గుంటూరుకు చెందిన శ్రీ ఎన్. వెంకటరత్నం సభాపతి పదవి నలంకరించారు. వీరి పరుగ్గురికి ఇంటి పేరు 'ఎన్'తో ప్రారంభంపబడటం విశేషం.

తమ తోటి న్యాయవాది శ్రీ వెంకటరత్నం శాసనసభాపతిగా ఎంపిక కావడం పట్ల నిన్న గుంటూరు బార్ అసోసియేషన్ జరిపిన ప్రత్యేక సమావేశంలో న్యాయవాదులు శ్రీ పి. శుభాకాంక్షలను తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సమాఖ్య పట్ల సంఘం నాయకులు శ్రీ ఎల్.నట్టాబిరామారావు, శ్రీ ఎ.ఉదయభాస్కరరెడ్డి, శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు, శ్రీ టి. లోకనాథ శ్రీ వెంకటరత్నం ఎన్నిక పట్ల హర్షం వెలిబుచ్చారు.

శ్రీ వెంకటరత్నం ఎన్నికపట్ల భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీ జాన్పాటి రంగరాజు హర్షం వెలిబుచ్చారు.

దక్షతతో, శౌర్యంతో సభా కార్యక్రమాలను శ్రీ వెంకటరత్నం నిర్వహించనిలలో భావం సర్వత్రా వినవస్తున్నది. శ్రీ ఎన్. టి. రామారావు వర్గానికి చెందిన శాసనసభ్యులను కార్యాలయలో ఉంచినప్పుడు జరిగిన కారు ప్రమాదంలో గాయాలు తగిలిన కొంది రోజుల్లోనే అయన పెద్దబ్బుమారుడు శ్రీ బాగారావు గుంటూరులో జరిగిన స్కూటర్ ప్రమాదంలో మరణించారు. ఈ రెండు సంఘటనలతో సహనశీలిగా శృంగిపోయిన పట్టికీ, నిర్భయంగా నిలదొక్కుకుంటూ శ్రీ రామారావుకు అండగా నిలచి అందరి సానుభూతిని ప్రకటించారు.

రాష్ట్రంలో రు. 52 కోట్లతో ట్రక్కుల నిర్మాణానికి సంస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 23: ప్రభుత్వరంగ సంస్థలయిన "అల్విన్" (హైదరాబాద్) సంస్థవారు పరోక్షరక్షణకి అవసరమయ్యే మోటార్ ట్రక్కుల నిర్మించడానికి ఒక సంస్థ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఈ కర్మాగారానికి రూ. 52 కోట్లు పెట్టుబడి అంచనా వేయబడింది. సంవత్సరానికి 1000 వాహనాలనిర్మించే శక్తి ఈ కర్మాగారానికి వుంటుంది. అల్విన్ కంపెనీవారు ఈ వాహనాల నిర్మాణానికి ప్రముఖ జపాన్ సంస్థ "ఎస్సార్ మోటార్ కంపెనీ" వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుతారు. దీనికి "అల్విన్— నిస్సాన్" లిమిటెడ్ అని ఒక సంస్థని స్థాపించారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా గుర్తించబడిన పెద్దపల్లి జిల్లాలోని జహీరాబాద్‌లో ఈ కర్మాగారం స్థాపించబడింది. వచ్చే ఫిబ్రవరి 1985 నాటికి ఈ కర్మాగారం పని ప్రారంభిస్తుంది. ఈ కర్మాగారం నిర్మించే మోటార్ ట్రక్ "అల్విన్—నిస్సాన్ కిడ్‌స్టార్"కి దక్షిణ భారతంలో డిస్ట్రిబ్యూటర్షిప్ "సుందరం మోటార్సు" (మద్రాసు) దక్కుతుందని తెలిపారు.

పై వివరాలని సుందరం మోటార్సు డైరెక్టర్ శ్రీ టి. సూర్యారావు (హైదరాబాద్) విశాఖపట్నంలో పత్రికల వారికి వివరించారు. ఈ కర్మాగార నిర్మాణం దశలవారీగా చేపట్టబడుతుంది. మొదటి సంవత్సరం జహీర్ నుంచి నిస్సాన్ మోటార్ కంపెనీవారు దిగుమతిచేసిన విడిభాగాలు జోడించి వాహనాలు తయారు చేయబడతాయి. రెండవ సంవత్సరం కొన్ని విడిభాగాలు ఇక్కడ ఉత్పత్తిచేసి, మిగిలిన భాగాలు జపాన్‌నుంచి దిగుమతి చేస్తారు. వాహనానికి కావలసిన అన్ని విడిభాగాలు ఇక్కడే తయారుచేసే స్థాయి ఇరవయ్యవ సంవత్సరానికి కొంతమేర సమకూరుతుంది, అని శ్రీ సూర్యారావు తెలియజేశారు. కార్మికులు సుమారు రాష్ట్రంలో నివసిస్తున్న వారికి శిక్షణ ఇచ్చి నియమించడం జరుగుతుంది. ఈ కర్మాగారం ఒక ఉమ్మడి సంస్థగా పనిచేసే శక్తి కలిగివుంటుంది. కాని అల్విన్—నిస్సాన్ కిడ్‌స్టార్" కి ఉమ్మడి సంస్థగా పనిచేసే శక్తి కలిగివుంటుంది. ఈ సైజు గల లారీ వాహనాలు ఒక లీటరు ఇంధనానికి 9 కి.మీ. ప్రయాణంచేయగా, ఈ వాహనం ఒక లీటరు ఇంధనానికి 12 కి. మీ. ప్రయాణం చేస్తుంది. వాహనం భరించే సామర్థ్యం 120 కేజీలు వుంటుంది" అని శ్రీ సూర్యారావు తెలియ జేశారు. విశాఖపట్నం, విజయవాడ, శ్రీకాకుళం వంటి గిరిజన ప్రాంతజిల్లాలు జిల్లాలలో కూడా తమవాహనాలు బలంగా ప్రయాణించేటి శక్తి కలిగివుంటుంది, అదనపు తెలియ జేశారు.

జహీరాబాద్ కర్మాగారంలో నిర్మించబడుతున్న రకం వాహనం (జపాన్‌నుంచి దిగుమతి అయినది) స్థానిక అధికారులతో ప్రదర్శించి పత్రికా విలేకరులకి చూపించారు.

హిందూ చిత్ర వారపత్రిక

28-9-1984 సంచిక

ముఖచిత్రం: పటి విజ్ఞి

★ కథలు :
విధి ఒక విషనిలయం
ఇంతకంటే ఏం చేయను
గ్రీటింగ్స్
ఏమిటీ లోకం
నన్ను మినహాయించండి

★ సీరియల్స్ :
శ్రావణి
ఒక అమ్మ కథ
దాగుడుమూతలు
జీవితం మైనస్ సెంటిమెంట్

వ్యాసాలు, శీర్షికలు : పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు, న్యూఢిల్లీ లేఖ, ధర్మపథం, సినిమా మొ.....

పై వారమే ప్రారంభం కొత్త సీరియల్

దేదీప్య

రచన: శ్రీ కంచుమర్తి వెంకటేశ్వరరావు.

తాడిపత్రి సాంఘిక సంక్షేమశాఖ స్థానిక రోటరి, ఇన్నరు వీలు క్లబ్‌ల సహకారంతో తాడిపత్రి పట్టణంలో పెద్దోళ్లు కులాలు, జాతుల వారికి ఉపాధ్యాయ దినోత్సవంగా పుస్తకాలు, బట్టలు, పలకలు ఉచితంగా పంపిణీ చేస్తున్న దృశ్యంలో అధ్యక్షోపన్యాసము చేస్తున్న మునిసిపల్ కమీషనర్ శ్రీ సి. శ్రీనివాసులు, ఎడమనుండి శ్రీమతి విశాలాక్షి రామసుబ్బయ్య, శ్రీమతి శాంతా శ్రీనివాసన్, శ్రీ గొంది కేశవలక్ష్మి నారాయణ, శ్రీ మదన్‌మోహన్ మాలవ్య, శ్రీ కె. ప్రభాకర్.

రాయదుర్గంలో ఒకని హత్య; మరో ఇద్దరు హరిజనులకు కత్తిపోట్లు

రాయదుర్గం, సెప్టెంబర్ 22 :

రాయదుర్గం పట్టణంలో ఒకనినిమాటాకీసు ఎదురుగా ఉన్న హరిజనవాడలో ఈ నెల 7వ తేదీ తెల్లవారుజామున గుడిసెలో నిద్రిస్తున్న హరిజన దుర్గమ్మ (45), హరిజన వీరన్నలను వాసేపల్లికి చెందిన పెట్టి హరిజన హనుమంతప్ప కత్తితో గాయపరిచాడు. వారిని ఆదుకొనేందుకు వచ్చిన హరిజన గ్రామానికి చెందిన విజేతుడు హరిజన మారెప్పను కూడా అతడు కత్తితో కడుపులో పొడవగా మారెప్ప అక్కడికక్కడే మరణించాడు.

పోలీసులకు చిక్కకుండా పరారీ అయిన పెట్టి హరిజన హనుమంతప్పను జరగరోజుల తర్వాత రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. మదాకరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, పోలీసులు బి. టి. పి. రోడ్డులో వున్న శ్రీ బాగలింగేశ్వరస్వామి దేవాలయ సమీపాన అరెస్టుచేసి, స్థానిక వన్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు హాజరుపరచారు. మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.

గాయపడిన దుర్గమ్మ, వీరన్నలను చికిత్సకై అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రస్తుతము వారు కోలుకొంటున్నారు.

ఆక్రమ సంబంధమువల్ల ఈ హత్య జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. మదాకరరావు నాయకత్వంలో, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు జరుగుతున్నది.

హైకోర్టు తీర్పు: ప్రభుత్వేతర రిటైర్డ్ టీచర్ల హర్షం

అనంతపురం, సెప్టెంబర్ 22:

అనంతపురం జిల్లా ప్రభుత్వేతర రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం ఇటీవల అత్యవసర సమావేశాన్ని జరిపి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, పింఛను దారులకిచ్చిన ఇచ్చిన తీర్పువల్ల హర్షాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానం చేసింది. ఉపాధ్యాయ పింఛనుదార్ల సంఘానికి కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

అనంతపురం జిల్లా సంఘం తరపున పంపిన రు.200 వ్యక్తిగతంగా ఒక్కొక్కరి మండి రు 10 చొప్పున వసూలు చేసిన మొత్తం, ఇతరజిల్లాల సంఘాలు, తాలూకా సంఘాలనుండి, వ్యక్తుల ద్వారా వసూలైన మొత్తాల జమాఖర్చుల వివరాలను టీచర్ పెన్షనర్ పత్రికలో ప్రకటించాలని కార్యవర్గం మరొక తీర్మానంలో కోరింది.

హైకోర్టు తీర్పుఅందరు పింఛనుదార్లకు వర్తిస్తుందా లేక పిటిషనర్‌లో నమోదు చేయబడిన సభ్యులకు మాత్రమే లభిస్తుందా ప్రభుత్వేతర పింఛనుదార్లకూ వర్తిస్తుందా వివరాలను తెలియజేయాలని మరొక తీర్మానంలో కార్యవర్గం కోరింది.

(వి)

శాసన సభ్యునికి అభినందన

గుత్తి, సెప్టెంబరు 22

శాసన సభ్యులు శ్రీ ఎత్తి రాజగోపాల్ ఏట్టి ప్రజలకి అశ్రవదక అన్నకు అండగా నిలిచినందుకు ఇసురాళ్ళపల్లె గ్రామస్థులు అభినందించారు. శ్రీ నగరూరు పుల్లారెడ్డి ఒక ప్రకటన చేస్తూ భారతలో కుంతి, కృష్ణుడు ఎంత ప్రలోభ పెట్టినప్పటికి కర్ణుడు లొంగక మరోదారి నకు ఏలా బానటగా నిలిచాడో అదే విధంగా ఈనాడు లక్షలాది రూపాయలు మంత్రి పదవులు ఎరగా పెట్టినప్పటికి ప్రలోభపడకుండా గట్టిగా అన్న పక్షం వహించినందుకు అయనను అభినందిస్తున్నామని తెలిపారు. శ్రీ యన్.టి. రామారావు ప్రభుత్వంలో మంత్రి పదవినికాని ఏదైనా కమిటీ చైర్మన్ వంటి ఉన్నత పదవిని కాని శ్రీ పత్తి రాజగోపాలకు ఇచ్చి గౌరవించవలసిన బాధ్యత తెలుగు దేశం ప్రభుత్వంపై కలదని అయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రు. ని. అపరేషన్లలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి ముందంజ

గుత్తి, సెప్టెంబరు 22:

గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో 1983లో 1988 అపరేషన్లు జరిపినట్లు ఆసుపత్రి అధికారి డిప్యూటీ, సివిల్ సర్జన్ శ్రీ బి. బాలన్న తెలియజేశారు. అందులో 1490 ఫామిలీ ప్లానింగ్ అపరేషనవి, ప్రతి సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన టార్గెట్‌ను అధిగమిస్తున్నామని అయన అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి 820 అపరేషన్లు జరిపామని. సగటున నెలకు వుండవరకు టూబెక్టమి అపరేషన్లు చేయవలసివస్తున్నదని అన్నారు.

ఈ కృషిలో అయనకు శ్రీ కృష్ణ గోపాలరెడ్డి, శ్రీమతి ఎ. అదిలక్ష్మి సహకరిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్య వసతులు లేనందున కొంచెం ఇబ్బందిగా ఉన్నప్పటికీ బేరెటరీ టెస్టులు, థాట్ రూము లతో పాటు టెస్టుట్యూబ్ బాబ్డను ప్రత్యేకంగా ఏర్పాటు చేయటం అవసరమని వారు భావిస్తున్నారు. (కం)

అంబేద్కర్ సంఘం పేరిట వ్యభిచారం

గుత్తి, సెప్టెంబర్ 22:

గ్రామ హరిజనులు అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసి, కార్యాలయం కారిపత్రి ధర్నాలో వుండారు. కాని రాత్రిసేళ సంఘ సభ్యులు పేకాట, వ్యభిచార శ్రీలను రప్పించుకుని ప్రాతఃకాలం వంపివేయడం వంటి అసభ్యమయిన పనులు చేస్తున్నట్లు తెలిసింది. అంబేద్కర్ పేరుతో ఇలాంటి పనులు సాగించడం అయిన పేర ఏర్పాటయిన సంఘాలకే కళంకమని పురజనులు భావిస్తున్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హత్యానేరానికి జీవిత ఖైదు

అనంతపురం, సెప్టెంబర్ 22:

ఈ ఏడాది మే 7వ తేదీన వేపమాని పేటలో గంగోజమ్మను పొడిచి చంపిన నేరానికి సుకూరు కు జీవిత ఖైదు విధిస్తూ అదిషనల్ సెషన్స్‌జడ్జి తీర్పు ఇచ్చారు. భార్యపై దౌర్జన్యానికి దిగబడ్డది. అతనితో అమెను పంపిస్తానని చెప్పుతున్నా వినక గంగోజమ్మను సుకూర్ పొడిచాడు, అమె తన కుటుంబాన్ని నాశనం చేసిందని సుకూర్ ఆరోపించాడు.

డిఫెన్సు న్యాయవాదిగా శ్రీ శేషరెడ్డి, ప్రాసిక్యూషన్ అయిడుగా ఎ. పి. సి. శ్రీ ఎం. వి. జె. గుప్త వ్యవహరించారు.

గుంతకల్లులో సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

గుంతకల్లు, సెప్టెంబర్ 22:

పెండింగ్‌కేసులతో స్పెషల్ జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటుకోర్టుకు అనంతపురం జిల్లా జడ్జి శ్రీ ఎన్. జయరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో శ్రీ ఎన్. జయరామిరెడ్డి ప్రసంగిస్తూ, గుంతకల్లు పట్టణం బాగా అభివృద్ధి చెందుతున్నదని. నేరాలుకూడా ఎక్కువగా ఉన్నవని. అందుకు ఇక్కడ సమర్థవంతమైన మేజిస్ట్రేట్ కోర్టు అవసరమన్నారు. ఈ జిల్లాలో కూడా మొబైల్ కోర్టులు (సంచార న్యాయస్థానాలు) ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని అయన పేర్కొన్నారు.

సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎ. జగదీష్ అధ్యక్షత వహిస్తూ, అనంతపురం జిల్లాలో గుంతకల్లు పట్టణం రెండవపెద్ద పట్టణమని, ఇక్కడ రాష్ట్ర మధ్యతరగతి ముస్లిములు అధికమని తెలిపారు. పెద్దరైల్వేకూడలి అని ఈ పట్టణంలో కోర్టుప్రారంభించడం మిక్కిలి సంతోషకరమైన విషయమని అన్నారు. అక్కడి బస్టాండ్ మేజిస్ట్రేట్ కోర్టు కోసం పట్టణ ప్రముఖులందరు కృషి చేయాలన్నారు.

గుత్తి బాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. విజయభాస్కరరెడ్డి బాయర్ శ్రీ వెంకటరెడ్డి సభలో మాట్లాడుతూ, ఇక్కడ వన్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకోసం పట్టణ ప్రముఖులందరూ కృషి చేయాలని అన్నారు.

సభలో గుంతకల్లు స్పెషల్ జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. మొహిద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ షేక్ జహీరుద్దీన్ ప్రసంగించారు.

రాష్ట్ర గవర్నరుకు అభినందనలు

శంగనమల, సెప్టెంబరు 22:

రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడి, రామారావుకు ప్రతిపక్ష ఎన్నికకు ఆహ్వానించినందులకు, సామాన్య జనావళిలో కూడా ప్రజాస్వామ్యంపై గౌరవం పెరిగినందులకు మరియు రాష్ట్ర గవర్నరు పదవికున్న ఆత్యున్నత గౌరవాన్ని నిలబెట్టినందులకుగాను భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కె. గురుస్వామి యాదవ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ శంకర్ దయాళ్ శర్మకు తమ కృతజ్ఞతలు తెలిపారు. (కం)

భారతీయ జనతా యువమోర్చా అభినందనలు

శంగనమల, సెప్టెంబరు 22:

శ్రీ యన్.టి. రామారావును తిరిగి ముఖ్యమంత్రిని చేయడానికి గత నెల రోజులుగా అనేక న్యాయ ప్రయాసల కోర్చి పట్టుదలకు కృషి జరిపిన బి.జె.పి. మరియు బి. జె. వై. యం. కార్యకర్తలకు తదితర అభిమానులకు. మహాదేవ పార్టీల వారికి భారతీయ జనతా యువ మోర్చా జిల్లా (అనంతపురం) అధ్యక్షులు శ్రీ కె. అమరనాథ్ తమ కృతజ్ఞతలు తెలియచరచారు. (కం)

అక్రమ నిల్వాల స్వాధీనం

రాయదుర్గం, సెప్టెంబర్ 22:

గాలివేడులు మ. ప్రొద్దుటూరులో సబ్బాపారులు అక్రమంగా నిల్వ వుంచిన పేటుకనగ కాయలు, విత్తనాలు, నూనె కడప సీమా విభాగం వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకుల విలువ రూ. 21,26,328 (కం)

తపాలా సిబ్బంది సమ్మె

అల్లగడ్డి, సెప్టెంబరు 22:

ఈ నెల 19న అర్ధరాత్రి 4వ తరగతి తపాలా ఉద్యోగులు ఇ. డి. సిబ్బందిసమ్మె విజయవంతంగా చేశారు.

ఎన్టీఆర్ విజయంపట్ల హర్షాతిరేకం

ఆలూరు: ఆలూరులో ప్రజలు బాణసంచా కాల్చారు. సాయంత్రం 4వేల మంది ఎన్.టి.ఆర్. అభిమానులు ఊరేగింపు జరిపారు. ఎం.ఎల్.ఎ. సుబ్బరాజినాయుడీయాదవ అంటూ నినాదాలు చేశారు. కార్యకర్తలు వీధుల్లో నృత్యం చేశారు. ఎన్.టి.ఆర్. కటవుట్‌ను ఊరేగించారు. హస్తిబెళిగలు, కమ్మర బేడు, నేమకల్లు గ్రామాల్లో అప్పుడే దీపావళి వచ్చిందా అనే భ్రమ కలిగించేలా బాణసంచా కాల్చారు. హోళిగుందలో రూ. 8వేల రూపాయల బాణసంచా కాల్చడంతో పోయినా దీపావళి మంచి దుకాణదారు వద్ద మిగిలిన పాత స్టాకు మొత్తం ఖాళీ అయింది. తుంబళ బీదు గ్రామానికి చెందిన వో రైతు తాను మొక్కుకున్నట్టు దేవతకు బోడెలను బలి ఇచ్చాడు.

ఉచితంగా కాఫీ, టీ

అనంతపురం: అనంతపురం జిల్లా అంతటా గ్రామ గ్రామాన మేళతాళాలతో ఊరేగింపులు జరిగాయి. జనం బాణసంచా కాల్చారు. ఎన్.టి.ఆర్, చిత్ర పటాన్ని ఊరేగించగా మహిళలు కొబ్బరికాయలు కొట్టి హారతులిచ్చారు.

అనంతపురం పట్టణంలో అర్ధరాత్రి వరకూ పండుగ ఆగలేదు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి వేల సంఖ్యలో పట్టణానికి ప్రజలు వచ్చారు. బాణాసంచా గడ్డి బొమ్మలను తగులబెట్టారు. హోటళ్ళలో కాఫీ, టీలు ఉచితంగా పంపిణీ చేశారు. రోడ్డు ప్రక్కన పడలు వేసుకునే పేద వ్యాపారులు కూడా వాటిని ఉచితంగా పంపిణీ చేశారు, తెలుగు దేశం. ఉభయ కమ్యూనిస్టులు, జనతా, బి.జె.పి. కార్యకర్తలు, విద్యార్థులు ఊరేగింపులో పాల్గొన్నారు. ఇక్కడినుండి ముఖ్యమంత్రిని అభినందిస్తూ అనంద్భాకరంగా హైదరాబాదుకు టెలిగ్రాములు వెళ్ళాయి.

గిరర్నూర్ కిర్డుపుంపల్ల ఆ పదవికిగల ప్రతిష్ఠ పెరిగిందని రాష్ట్ర భారతీయ జనతా యువమోర్చ ఉపాధ్యక్షుడు శ్రీ కె. గురుస్వామి యాదవ్, జిల్లా అధ్యక్షుడు శ్రీ జె. అమరనాథ్ పేర్కొన్నారు.

హర్షంతో వర్షం

అమడగూరు: ఎన్టీఆర్, మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యారన్న విషయం తెలిసి ప్రజలు ప్రహ్లాదంగా హర్షధ్వానాలుచేస్తూ వర్షం కురియడంతో ప్రజలు అనందాలకు లేకపోయింది. తెలుగు దేశం కార్యకర్తలు మిఠాయిలు పంచిపెట్టారు. పరికొండలు టీ. విస్కెట్లిచ్చారు. ఎన్టీ ఆర్ బొమ్మను ఊరేగించగా దారి పొడుగునా జనం పూలు చల్లారు.

సిద్దిపేట: ఎన్టీ ఆర్ విజయం వార్త తెలియగానే పేటలోని యువకులు మిఠాయిలు పంచిపెట్టారు. బయటికి వచ్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఎన్టీ ఆర్ జిందాబాద్, వెంకయ్య నాయుడు జిందాబాద్ నినాదాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. బి.జె.పి. వారు దేశికి నేతా బాబ్ పేలు అనే నినాదం కూడా చేశారు. భాస్కరరావు, గ్రంథి మాధవి, మదన్ మోహన్ దాన్ దాన్ అన్నారు మరి కొందరు.

హిందూపురం: పట్టణంలో పెద్ద ఊరేగింపు జరిగింది. ఒక యువకుడు వెయ్యి దాకెట్లు పంచిపెట్టగా, మరో వృద్ధురాలు స్వయంగా చేసిన మైసూర్ పాక్ ముక్కలు పంచిపెట్టింది. ఊరేగింపులో పాల్గొన్నవారు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. బాణసంచా కాల్చారు.

ఎర్రగుంట్ల: కర్నూలు జిల్లా ఎర్రగుంట్లలో పెద్ద ఊరేగింపు జరిగింది. స్త్రీలు, పురుషులు, పిల్లలు వేలసంఖ్యలో పాల్గొన్నారు బోగాటంలో అనుపలదానిన వారిపిల్లనుంచావ మూలకంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. జనానికి దాకెట్లు, బిస్కట్లు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామంలో విఘ్న దేవాలయాల్లో కొబ్బరి కాయలు కొట్టారు.

అలేడు: ఊరేగింపు, జానపదంగ సభ జరిగాయి, అఖిల పక్ష నాయకులు ఇది ప్రజాస్వామ్య విజయం అన్నారు. కొలిమపాక, లాదిగిరిగుట్ట, రాజాపేట గ్రామాల్లో కూడా ఊరేగింపులు జరిగాయి.

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో కూడా దీపావళి ముందే వచ్చేసిందనే భ్రమ కలిగేలా బాణ సంచా కాల్చారు. కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టారు. పట్టణంలో ప్రతి ఒక్కరికీ దాకెట్లు పంచిపెట్టారు.

హైదరాబాద్: తెలుగుదేశం దిక్కుడవల్లి వార్డు కమిటీ అధ్యక్షులు శ్రీ టి.వి. సుబ్బారావు, తెలుగు యువత కార్యదర్శి శ్రీ సి. సాయిబాబా శ్రీ ఎన్.టి.ఆర్. విజయంపట్ల హర్షం ప్రకటించారు.

కాశేపల్లి గ్రామంలో విజయోత్సవం

గుత్తి, సెప్టెంబర్ 22:

శ్రీ ఎన్.టి. రామారావు తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భంగా గుత్తి తాలూకా కాశేపల్లి గ్రామం తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు శ్రీ ఎన్.టి. రామారావు చిత్రపటాన్ని పూల దండలతో అలంకరించి ఎద్దులబండ్ల మీద వుంచి గ్రామ వీధులలో మేళతాళాలతో గుమిగూడి ఊరేగింపు జరిపారు. కాశేపల్లి ప్రజలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. (కం)

గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు

లిబియా, బెహరీన్, కువైట్, ఖతార్, ఇరాన్, సౌదీ అరేబియా, యు.ఎ.ఇ. ఇతర అరాబియన్ పెట్రోలియం గల్ఫ్ దేశాలలో నేరుగా ఉద్యోగాలు కావలెను. క్వాలిఫైడ్ అండ్ స్కిల్డ్ కార్మికులకు ప్రాధాన్యత. వివరాలకు వ్రాయండి.

MANAGER (B-4)
Post Box No. 1546,
DELHI-110006.

ఔషధ వివిసుబ్బారావు RMP
ప్రసిద్ధ సెక్సోలాన్ నిర్మాత
(తిరిచెరుకు గ్రామం) ఉరవకొండ
గౌతమిరసాయనశాలబాపట్ల

ఎగువమతికొరకు గ్రనైట్ నాణ్యత పరీక్ష

గ్రనైట్ గనుల యజమానులు, ఎగుమతిదార్లకు ముఖ్య గమనిక

మీ వద్ద లభించే గ్రనైట్స్‌యొక్క నాణ్యత, రంగు, గ్రెయిన్స్, సైజు, డ్రెస్సింగ్ వుట్టుక మొదలైనవాని ఆమోదమునకు తగు రీతిలో మేము నిర్వహించెదము. ఎగుమతి దిగుమతి రైస్సెన్సు పరిస్థితులననుసరించి ఎన్నదైననూ, ఏనయయం సంపైననూ గనుల సర్వేను, మినరల్స్‌యొక్క నాణ్యతను మేము నిర్ణయించగలము. శిక్షణపొందిన మా సిబ్బంది పర్యవేక్షణ సమయంలోగా పై పనులను పూర్తి చేయగలరు. సంప్రదించండి.

ట్రాన్స్ వరల్డ్ కన్సల్టెంట్స్
153, 2వ అంతస్తు, తంబుచెట్టి వీధి, మద్రాసు-600001. ఇండియా.
Telex : 041. 6108 HILSIN

రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & మేనేజిమెంటు
అనంతపురము
Affiliated to the International University, Missouri, USA

డిపార్టుమెంటల్ టెస్టులు వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 22:

డిపార్టుమెంటల్ పరీక్షలు వాయిదావేయబడినవి, ఈ పరీక్షలు నవంబరు 24 నుండి డిసెంబరు 1 వరకు జరగుతాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ అదనపు కార్యదర్శి ఒక ప్రకటన తెలియజేశారు.

హెచ్. టి. వి. తలకత్తా, బెంగుళూరు ఆఫీసులకు కొత్తమేనేజర్లు

శ్రీ అజిత్ మిత్రా

హెచ్. టి. వి. కలకత్తా, బెంగుళూరు బ్రాంచీకి శ్రీ అజిత్‌మిత్రా మేనేజరుగా నియమితులైనారు. ఇదివరలోనూ బెంగుళూరు, హైదరాబాదు బ్రాంచీలో మేనేజరుగా పనిచేశారు. 1976 లో బర్నపులో జరిగిన జిల్లా స్థాయిక్రీడలలో పాల్గొన్నారు. వీరి నేతృత్వంలో బెంగుళూరు ఆఫీసు కంపెనీ అభివృద్ధికి విశేష కృషి జరిగింది. వీరికి లలిత కళలన్నా, క్రీడలన్నా మక్కువ. ఇదివరలో మేనేజరుగా పనిచేసిన కాలంలో వీరి ప్రోత్సాహంతో కలకత్తా బ్రాంచీ ఉద్యోగులు ఇ. డి. సిబ్బందిసమ్మె విజయవంతంగా చేశారు.

శ్రీ ఈశ్వర్

హెచ్. టి. వి. కలకత్తా, బెంగుళూరు ఆఫీసులకు కొత్తమేనేజర్లు

కలకత్తా బ్రాంచీలో, మద్రాసు హెచ్. టి. వి. కార్యాలయంలో పనిచేసే శ్రీ ఎ. ఈశ్వర్ బెంగుళూరు బ్రాంచీకి మేనేజరుగా నియమితులైనారు. మొదట కాపీ రైటర్‌గా వీ. ఎస్. పీ. లో చేరి వీరు తరువాత క్వాలిటీ కంట్రోల్ ఎగ్జామినర్‌గా పనిచేసి 1978 లో హెచ్. టి. వి. మద్రాసు ఆఫీసులోచేరారు. అప్పటినుండి వివిధ పదవులను నిర్వహించారు. మద్రాసు అడ్వర్టైజింగ్ క్లబ్, ఇలా పలు సంస్థలతో వీరికి లలిత కళలపట్ల కలదు.

రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & మేనేజిమెంటు
అనంతపురము
Affiliated to the International University, Missouri, USA

దిగువ ఉదహరించబడిన ఇంజనీరింగ్ అండ్ మేనేజిమెంట్ కోర్సులకు అడ్మిషన్ కుగాను 1984 సంవత్సరమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. బి. టెక్ : 4 సంవత్సరముల కోర్సు – సెమిస్టార్ సిస్టము–సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్ అండ్ కంప్యూటర్ సైన్సులకు.
కనీస అర్హతలు: ఇంటర్ ఎం.పి.సి.. (బి. ఎస్‌సి. ఎం.పి.సి., వారికి కొన్ని పాఠ్యాంశాలందు మినహాయింపు గలదు.)
2. బి

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షి నామ సం. భాద్రపద బ. త్రయోదశి : ఆదివారం

1984 క్రీ సం. సెప్టెంబర్ 23 : ఆదివారం, ఆది. బ. త్రయోదశి : సా. 4.19, మఘ : సా. 4.56, వర్జ్యం : వ. 6.15 మొదలు 7.41 వరకు, దుర్ముహూర్తం : రా. 11.57 మొదలు 1.21 వరకు.

1984 క్రీ సం. సెప్టెంబర్ 24 : సోమవారం, సౌమ్య. బ. చతుర్దశి : వ. 12.34, పూ.ఫ. : వ. 1.59, వర్జ్యం: రా. 8.15 మొదలు 9.39 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
కొరులకు నవి సేయకునికి వరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షినామ సం. భాద్రపద బ. త్రయోదశి : ఆదివారం

సిక్కు నాయకుల హామీలు

అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయ భవన సముదాయాన్ని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి అప్పగించే సమస్యపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని వార్తలు మారిస్తున్నాయి. హత్యలు, విధ్వంసక చర్యలతో ఇటీవలవరకు పంజాబ్‌లో భయానక వాతావరణాన్ని సృష్టించిన సిక్కు తీవ్రవాదులు స్వర్ణ దేవాలయ సముదాయాన్ని ఆక్రమించుకొని, వాటిని ఆయుధాగారాలుగా మార్చివేశారు. హంతకులకు, విధ్వంసకారులకు అవి అప్పట్లో సురక్షిత కేంద్రాలయ్యాయి. స్వర్ణ దేవాలయ భవన సముదాయమే కాక, పంజాబ్‌లోని ఇతర ప్రాంతాలలో గల గురుద్వారాలు కూడా తీవ్రవాదుల అధీనంలోకి వెళ్లిపోయాయి. కేంద్ర ప్రభుత్వం అంతకుమునుపు ఎన్ని తప్పటడుగులు వేసినప్పటికీ ఈ స్థితిలో స్వర్ణ దేవాలయం భవన సముదాయంనుంచి, ఇతర గురుద్వారాలనుంచి దౌర్జన్యవాదులను గెంటివేసేందుకు సైన్యాన్ని ప్రయోగించింది. సైనిక దళాలు తమ కర్తవ్యాన్ని విజయవంతంగా నిర్వహించాయి. అయితే సైనిక చర్యల ఫలితంగా సంత్ భింద్రాన్‌వాలేనహా కొన్ని వందలమంది తీవ్రవాదులు ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. శ్రీ భింద్రాన్‌వాలేకి, ఆయన నన్నిహితులకు పటిష్ఠమైన స్థావరంగా ఉపయోగపడిన అకాల్‌తఖ్త్ ధ్వంసమైపోయింది. సిక్కు తీవ్రవాదులు తమను వ్యతిరేకించినవారి నందరినీ- సిక్కులను సైతం- విచక్షణారహితంగా హతమారుస్తున్నా, విచ్చలవిడిగా విధ్వంసక చర్యలకు పాల్పడుతున్నా, స్వర్ణ దేవాలయం సహా పెక్కు గురుద్వారాలను దుర్వినియోగం చేస్తున్నా, ఖలిస్తాన్ వేర్పాటువాదానికి బాహాటంగా మద్దతు ఇస్తున్నా నోరెత్తని అకాలీ నాయకులు సైనిక చర్యలవల్ల సిక్కులకు, సిక్కు మతానికి ఏదో పెద్ద అపచారం జరిగిపోయిందని బాపోయారు. స్వర్ణ దేవాలయంనుంచి, ఇతర గురుద్వారాలనుంచి వెంటనే సైనిక దళాలను ఉపసంహరించాలనీ, లేకపోతే ఆందోళనోద్యమం ప్రారంభిస్తామనీ హెచ్చరించారు. సిక్కుమత సంప్రదాయాలను అనుసరించి కార్‌సేవద్వారా అకాల్‌తఖ్త్ పునర్నిర్మాణానికి సైనికదళాల ఉపసంహరణను షరతుగా పెట్టారు. కార్‌సేవ నిర్వహణకు బుద్ధదళ్ అధినేత సంతాసింగ్ ముందుకువస్తే, ప్రధాన అర్చకులు ఆయనను సిక్కు మతంనుండి వెలివెయ్యటమేకాక, సంతాసింగ్ ఆధ్వర్యాన అకాల్‌తఖ్త్ పునర్నిర్మాణం జరిగితే దానిని కూల్చివేస్తామని బెదరించారు. వీరి బెదరింపులను లెక్కచెయ్యకుండా సంతాసింగ్ ఆయన అనుయాయులు అకాల్‌తఖ్త్ నిర్మాణాన్ని చేపట్టారు. వారికి ప్రభుత్వం తగురక్షణ కల్పించి కార్‌సేవ కొనసాగటానికి తోడ్పడింది. అకాల్‌తఖ్త్ పునర్నిర్మాణం ఈ నెల ఆఖరికి పూర్తి కాగలదని వార్తలు తెలుపుతున్నాయి. స్వర్ణ దేవాలయం సముదాయంలో ప్రస్తుతం నామమాత్రంగానే సైన్యం ఉన్నది. గతంలో మాదిరిగా స్వర్ణదేవాలయం, ఇతరగురుద్వారాలు తీవ్రవాదుల కార్యకలాపాలకు దుర్వినియోగం కానివ్వమని హామీ ఇచ్చినట్లయితే స్వర్ణ దేవాలయాన్ని శిరోమణి ప్రబంధక్ కమిటీకి అప్పగించడానికి ప్రభుత్వం విముఖంగా లేదని ప్రధానమంత్రి తమను కలుసుకొన్న కొందరు పంజాబ్ కాంగ్రెసు(ఐ)నాయకులకు చెప్పారట్ట. స్వర్ణదేవాలయం సముదాయంలోకి లైసెన్సులేని ఆయుధాలు తీసుకువెళ్లేందుకు అనుమతించరాదని ఐదుగురు ప్రధాన అర్చకులు భావిస్తున్నట్లు కేశీగర్ సాహిబ్ ప్రధాన అర్చకుడు జతేదార్ హర్‌చరణ్‌సింగ్ మహాలాన్ ఇటీవల చేసిన ప్రకటనను ఈ సందర్భంగా వ్యాఖ్యాతలు ప్రముఖంగా పేర్కొంటున్నారు. ఇది ఇలాఉండగా సెప్టెంబరు 30 లోగా స్వర్ణ దేవాలయం సముదాయంనుంచి సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించకపోతే అక్టోబరు 1 న పెద్దపెట్టున ప్రదర్శన జరుపుతామని అకాలీ నాయకులు ప్రభుత్వానికి మళ్లీ హెచ్చరిక చేశారు. వీరి హెచ్చరికను పట్టించుకోవలసిన అవసరం ప్రభుత్వానికిలేకపోయినా, పంజాబ్‌లో మత సామరస్యాన్ని, శాంతి, సుస్థిరతలను కాపాడవలసిన అవసరం దృష్ట్యా, పరిష్కార సాధనకు పాటుపడక తప్పదు. ప్రధానమంత్రి దూతలు ప్రస్తుతం ఆ పనిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌లో ఇంకా సిక్కు తీవ్రవాదులు హత్యాకాండ సాగిస్తూనే ఉన్నారు. కొద్దిరోజులక్రింద ఎనిమిదిమంది బస్సు ప్రయాణీకులను తీవ్రవాదులు బయటకులాగి దారుణంగా హత్య చేశారు. ఈ హత్యాకాండను దృష్టిలో ఉంచుకునే రాష్ట్రీయ సురక్షా సమితి (ఉత్తర మండలం)ప్రధాన కార్యదర్శి శ్రీ ఓంప్రకాశ్ వైద్య పంజాబ్‌నుంచి సైన్యాన్ని ఉపసంహరించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అకాలీ నాయకులతో రాజకీయ పరిష్కారానికి రావటం ఎంత ముఖ్యమైనా, వారి హామీలను నమ్మి నిర్ణయాలు చెయ్యటం ఎంతమాత్రం మంచిది కాదు.

'నటకావతంస': స్థానం నరసింహారావు

"మేకప్" పూర్తయేసరికి ఆ వందమ్మిదేళ్ళ యువకుడు బాల అందమైన శ్రీగా రూపొందటం చూచినవులకే కాకుండా ఆతడికి కూడా బాల ఆశ్చర్యం కలిగించింది. రంగస్థల ప్రవేశం చేయాల్సిన సమయం వచ్చేసరికి మళ్ళా బెదురు, దడ, భయం, తటపటాయింపు అతడిని ఆవహించాయి. ఆ స్థితిలో ఉన్న చంద్రమతిని కార్యకర్తలు రంగస్థలం మీదికి గెంటవలసి వచ్చింది! పరిలోబోతున్న చంద్రమతిని హరిశ్చంద్ర పాత్రధారి పట్టుకో వలసి వచ్చింది. నాటకంలో లేని సంభాషణలు కొన్నింటిని సందర్భోచితంగా సృష్టించి హరిశ్చంద్ర పాత్రధారి ఆ అసందర్భపు పరిస్థితిని తప్పించవలసి వచ్చింది. నాటకం ప్రారంభం నుంచి చివరివరకు చంద్రమతి రంగస్థలం మీద ఉండగలగటానికి హరిశ్చంద్ర పాత్రధారి ఎంతగానో సహాయపడ్డారు. చంద్రమతి పాత్రధారికి అనారు ఉన్న భయమే నాటకంలో చివరి పుట్టాలలో ఎంతగానో సహాయపడింది.

ఆ యువకుని ప్రథమ ప్రయత్నాన్ని తిరుపతి వేంకట కవులెంతగానో ప్రశంసించారు. సభాసదులు కూడా అతనిలోని లోపాలను పన్నరించి అతనిని ప్రశంసించారు. ఇది అతనికి ధైర్యాన్నిచ్చింది. తెలుగు రంగస్థలానికి మణిపూస వంటి మహానటుడు అలించిన నుదిన[21-2-1971]నది. ఆ నటుడే శ్రీ స్థానం నరసింహారావు.

ఆయన నాటకాలల్లో వేషాలు వేయటం తల్లికి సురలూ ఇష్టం లేదు. కాని అది కుటుంబానికి ఆదాయాన్ని సమకూర్చుతోంది. కనుక నాటకాల్లో వేషాలు వేయటానికి అనుమతించింది.

ఆ తరువాత ఆయన సభ్యుడుగా ఉన్న నాటక సమాజం కొల్పరపు మల్లారావుగారి నాటకంలో 'స్థానం' దరించిన రోహనార పాత్ర ఆయనకు, ఆ నాటకానికి కూడా పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టింది.

క్రమక్రమంగా స్థానం వారి ప్రఖ్యాతులు పెరుగసాగాయి. తెనాలిలో ఒక నాటక సమాజం వారు నెలజీతం మీద ఆయనను తమ సమాజంలో చేర్చుకున్నారు. అప్పుడాయన తెనాలికి సమీప మార్చి జీవితాంతం అక్కడే గడిపారు. ఆ రోజుల్లో ఆయన 'ప్రహ్లాద' నాటకంలో 'లీలావతి'గాను, 'కృష్ణ లీలల'లో 'యశోద'గాను, 'మోహినీ రుక్మాంగద'లో 'మోహిని'గాను కూడా నటించేవారు. 'యశోద' పాత్ర ఆయనకు స్వర్ణ పతకాన్ని తెచ్చిపెట్టింది.

తెనాలిలోనే వారికి డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావు, మాధవపెద్ది వెంకట్రామయ్య, తంగిరాల అంజనేయులు, పులిపాటి వేంకటేశ్వర్లు, మాదిగొండ లింగమూర్తి, వంగర వెంకటసుబ్బయ్య మొదలైన నటులతో పరిచయము, సహకార్యము లభించాయి.

అన్ని నాటకాల్లోనూ స్థానం వారు ప్రధాన స్త్రీ పాత్రలను దరించేవారు. ఆయన వేషాలు కూడ చూచేటికి ప్రజలు ఎగబడే వారంటే అతిశయోక్తి కాదు.

ఆయన పట్టుగా ఉన్న సమాజానికి దర్శకుడైన శ్రీ త్రిపురారి కొట్ల వీరరామప్పస్వామి నటన విషయంలో చాల నిర్మొహమాటంగాను, నిక్కచ్చిగాను ఉండేవారు. పద్దతుపోయే ఆలవాటు ఎంత మాత్రమూ లేదాయనకు. తానసమరిస్తున్న రంగస్థల

ప్రవేశం, నిష్క్రమణ, అభినయం, పద్య పఠనం మొదలైన ఎన్నో సూక్ష్మాతి సూక్ష్మమైన విశేషాలు 'గురువు'గారి అభిప్రాయపరం చూపుతూ మొదటి నుంచీ క్రొత్తగా నేర్చుకొనవలసి రావటం మొదట్లో స్థానం వారికి కష్టంగానే ఉన్నా క్రమంగా సరవగాహన పెంపొందించుకొన్నందున ఆయన చెప్పిన పద్నీ గొప్ప కళా రహస్యాలని, అని సటువిగా తనను రూపొందించేటందుకు రోహనకాటుల కాగలవని, కనుక తన నుంచిశేసని స్థానం వారు గ్రహింపగలిగారు. అందుకే శ్రీ త్రిపురారి కొట్ల వీరరామప్పస్వామిగారిని "గురువు"గా భావించారు.

శ్రీయుతులు పి.యస్.ఆర్. ఆంజనేయులు, టి. రామకృష్ణశాస్త్రి, కస్తూరి నరసింహారావు, కె. రమణమయ్య (ఈలపాట) మొదలైనవారు అనేకులు తరువాత ఆ సమాజంలో చేరారు. శ్రీయుతులు భీమవరపు నరసింహారావు, ప్రభల సత్యనారాయణ, భవగవరపు శ్రీరామమూర్తి మొదలైనవారు హార్మోనియం, తబలా వాయించేవారు. శ్రీ భీమవరపు నరసింహారావు గారు స్థానం వారికి సుమారు 25 సంవత్సరాలపాటు హార్మోనియంతో సహకరించారు.

ఆ రోజులలో సుప్రసిద్ధులైన నటులు శ్రీయుతులు హరిప్రసాదరావు, వెల్లంకొండ సుబ్బారావు, యడవల్లి సూర్యనారాయణ, బళ్ళారి రాఘవ, పంచాంగం రామానుజాచార్యులు, నెల్లూరు నగరాజారావు, బందా కనకలింగేశ్వరరావు, అద్దంకి శ్రీరామమూర్తి, గండికోట జోగినాథం, ఎం. వి. నరసింహారావులు మొదలైన వారితో కలిసి స్థానంవారు నటించేవారు.

'రోహనార' నాటకప్రదర్శనాన్ని మునిసిపలు హాలులో కొందరు ప్రతిపాదించారు. పలితంగా ఆ నాటకప్రదర్శనను ప్రతిపాదించింది. అలుసవ్వటికి ఆ నాటకానికి ముందు గిరాకీ ఉండేది. రాజకీయ ఉట్టి పడే వీరాగ్రేసరుడు శివాజీ పాత్రలో శ్రీ మాదవపెద్ది వెంకట్రామయ్య, రోహనారగా శ్రీ స్థానం నటిస్తూంటే చూచేటందుకు ప్రజలు ఎగబడేవారు.

నటజీవితంలో వేర్వేరు నాటకాలలో స్థానంవారు ఎంతో వైవిధ్యంతల పాత్రలనెన్నింటినో దరించారు.

స్థానంవారి పాటలను గ్రామ్ ఫోన్ కంపెనీవారు రికార్డు చేశారు.

ఆయన శ్రీ వేషం వేసుకుని అడవాళ్ళ మధ్యన తిరుగుతున్నా శ్రీ వేషంలో ఉన్న పురుషుడని ఎవరూ అనుమానించేవారు కారట.

ఇంతటి ప్రఖ్యాతనటుడైన స్థానం వారిని విడిగా చూచిన వారికి ఈయనే అస్త్రీ పాత్రలు తరిస్తున్న వ్యక్తి అంటే నమ్మశక్యం కాదు. బయట ఆయన గొంతు వేరుగా ఉండేది.

భారతదేశ మందంతటాను, రంగూన్‌లోను కూడా ఆయన ఎన్నో ప్రదర్శనలిచ్చారు. ఎన్నో స్వర్ణ పతకాలు, ఒక కిరీటంకూడా వారికి బహూకరించబడ్డాయి. 'గజారోహణ' సత్కారాన్ని కూడా అందుకున్నారు. భారతప్రభుత్వం వారికి 'పద్మశ్రీ' బిరుదాన్నిచ్చి గౌరవించింది.

పురుషుల స్త్రీ పాత్రలను దరించటం ఆంధ్ర దేశం కాదని ఉద్యమాన్నిలేవదీసి, గౌరవ పురుషులకు చెందిన స్త్రీలను రంగస్థలంమీద నటింపటానికి శ్రీ బళ్ళారి రాఘవ ప్రోత్సహిస్తున్న కాలంలో అనితరసాధ్యమైన నటనా వైదుష్యంతో స్త్రీ పాత్రలను దరించి పేరు ప్రఖ్యాతి లార్జించుకోవటం శ్రీ స్థానం చేయగలిగారంటే అది కేవలం ఆయన ప్రతిభకు నిదర్శనమే!

శ్రీ స్థానం ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రంలో నాటకవిభాగపు ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేశారు.

స్థానంవారి స్త్రీ పాత్రలు వయసులో పసివాడ లేదు. అనంతమైన వైవిధ్యం, లావణ్యం గల ఆ పాత్రలు ఎంత చూచినా తనివితీరేది కాదు. వెగటు పుట్టేది కాదు.

— మధిర భానుమూర్తి

16 సంతోషంగా అవిడకో గుప్పెడు రెబ్బలిస్తూ "మీ చెల్లెలి కొడుకు దగ్గర్నుంచి ఉత్తరాలొస్తున్నాయా?" యదాలాపంగా అడిగినట్లన్నది విసీల.

"వాడసలు సరిగ్గా ఉత్తరాలే రాయడమ్మా. తగని బద్ధకం వెళ్ళి నెల రోజులు కావస్తోంది? క్షేమంగా చేరానని ఓ ముక్క రాస్తే ఏం పోయింది చెప్పు? మా కాలంవాళ్ళకుండే ప్రేమలూ అభిమానాలు ఈ కాలం వాళ్ళకెక్కడివమ్మా...." అంటూ నోరి మొదలెట్టేందావిడ.

"వస్తా మళ్ళీ బామ్మగారరుస్తుంది." అంటూ పీటమీద నుంచి దూకి పారిపోయింది విసీల.

ఛ! ఛ! అతనెప్పుడొస్తాడో ఎలా తెలుస్తుంది?

రా డా?

భయంకరమైన నిరాశ విలువునా ఊపేస్తోందామెను. ఇక్కడంటే.... తను అతని ధ్యానలోపడి పిచ్చిదానిలా మారుతోంది గానీ....అతనికేమవసరం, తనసతడు మర్చిపోయినా పోవచ్చు.

అతని జీవితం వడ్డించిన విస్తరి. ఇక్కడికొచ్చినపుడు....ఏదో తను నదరగా కనపడింది. జస్ట్ ఫర్ టైం పాస్‌కోసం ఓ గేమ్ ఆడదామనిదూకాడు. వీంపలేదు. ఆ ఛాపర్ క్లోజ్ చేసేసాడు.

అంతేనా?

బచ్చితంగా అంతే.

దుఃఖం ముంచుకొచ్చింది విసీలకు. తలగడలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్న విసీలను చూసి ఒరే రామచంద్రుడూ....ఈ పిల్ల కేదో గాలి పోకినట్లుందిరా. అక్కడికి....దిష్టి దిబ్బలూ తగిలిందేమోనని నూనె వత్తులు దిగదీసి పారేశాను. విబూది పెట్టాను.

చేతనయినవన్నీ చేశాన్రా! అయినా ఏం గుణం కనపడ్డంలా. పిల్ల రోజు రోజుకూ దిగనారిపోతోంది. సరిగ్గా తిండితినదు. నిద్రపోదు. పీడకలలొస్తుంటాయేమో....ఏం భయపడుతుందో? ఉండీఉండీ ఏడుస్తుంటుంది." అన్నది ముసలమ్మగారు.

"ఏం చేద్దాం బామ్మా?" దిగులుగా అన్నాడు రామచంద్రం.

"రంగసానికి కబురంపు. ఇదేదో గాలిబాధలే. పిచ్చిముద్దలా బేలగా ఉలికులికి పడుతోంది కూడా."

తక్షణాల్లో రంగసానిని పిలిపించాడు రామచంద్రం.

"అమ్మాయిగారికి దెయ్యం పట్టింది బాబూ. మొన్న నీలాగే పెద్దకాపుగారి కోడలికి పడితే....వారంరోజుల్లో వదిలించాను" గర్వంగా అన్నది రంగసాని.

"అందుకేగదే నిన్ను పిలిపించింది. ఏమేం కావాలోచెప్పు. మా పిల్ల మళ్ళీ పూర్వంలా తుదురుగా ఉండాలి." అన్నది ముసలమ్మగారు.

రంగసాని అడిగినవన్నీ తెప్పించి, ఆమె చేస్తున్న తతంగాన్ని బెదిరిన కుర్రాడిలా చూస్తున్నాడు రామచంద్రం.

"నాకేంలేదు. నేను బాగానే ఉన్నాను. అంటూ విసీల ఎంత గొడవ చేసినా ఎవరూ వినిపించుకోలేదు, బాదాపు రెండుగంటల తతంగం తరవాత రంగసాని బారిమంది బయటపడి, విస్తారిగా పడుకుంది విసీల.

"ఇంకేం పర్లేదు. దాదాపు వదిలిపోయినట్లే. ఇంకొక్క పూజచేస్తే చాలు." అంటూ వాళ్ళిచ్చిన డబ్బురొంటిన దోవుకుని వెళ్ళిపోయింది రంగసాని.

ఆ రాత్రి విసీల పక్కలో కూర్చుని, ఆమె ముంగురులు సవరిస్తూ "మీ వాళ్ళింటికెదళ్ళావా?" అన్నాడు రామచంద్రం ఆర్ద్రంగా.

తను లేనప్పుడు రాకా వస్తే?

ఆ మ్మో!

"లేదులేదు నేనిక్కడే ఉంటాను." గబుక్కున అన్నది విసీల.

"మీ అమ్మగారిమీద కోపం తగ్గలేదా?"

"ఛ! అదేంలేదు. నాకే వాళ్ళలనిపించటల్లా."

"పోన్లే ఆమెనే ఇక్కడికి రమ్మందాం. ఏం?"

"మీ ఇష్టం" అన్నది విసీల.

ఉత్తరం చూసుకుని ఖంగారుగా వచ్చేసింది రామలక్ష్మి.

"ఏమిటే ఇంతలా చిక్కిపోయావ్! నేనిక్కా? సరిగ్గా నైటుంటున్నావా?" నెమ్మదిగా అడిగింది కూతుర్ని.

"అదేంలేదు. నేను బాగానే ఉన్నాననలు. వీళ్ళే....వినకుండా అదీ ఇదీ చేయిస్తూ చంపుతున్నారు." విసుగ్గా అంది విసీల.

"తప్పు. వాళ్ళు వింటే బాగోదు. ఎవరేం చేసినా నీ ఆరోగ్యంకోసమే మనింటికెదదాం ఓ నెలరోజులుండి వద్దుగాని."

"ఉహుం!

"ఏం? అరోజు నేనలా అన్నాననా?"

"నేను దాన్ని అప్పుడే మర్చిపోయాను."

"మరి?"

"నాకు ఇక్కడనుంచి ఎక్కడకీ రావాలని లేదు."

(ఇంకా వుంది)

లేఖలు

సంతోషం

అయ్యా. ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారిని రాజకీయ కుతంత్రాలతో నెలరోజుల పాటు ఉక్కిరిబిక్కిరి చేసి .... మళ్ళీ నెలరోజుల తరువాత "మాజీ" అనే పదాన్ని విసర్జించి, అన్యాయపు నుంజలాలను త్రెంచుకొని మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా నెలకొనిన.... శుభ తరుణాన తెలుగు ప్రజల తరుపున .... ఆంధ్రాభిమాను లం తరుపున .... మా అనందాభివందనములు తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.

కళాకేళి (కార్టూనిస్టు), 12-8-20 వ డ్డూ రి వా రి వీ ధి, కొత్తపేట, గుంటూరు-522001.

ప్రార్థన

అయ్యా. 10వ శతాబ్దపు ప్రారంభమున నెలకొల్పబడిన తూమకుంట గ్రామము పాఠశాలకూ భవనము నేటి వరకు లేకుండుట క్షమింపరాని విషయము. ఎంతమంది సర్పంచులు వరిషత్, ప్రభుత్వములు మారినను పాఠశాల భవనముయొక్క అవశ్యకతను పట్టించుకోలేదు. గ్రామప్రజలు కూడ పార్టీలు పెట్టుకొని శ్రద్ధచూపుట లేదు. 1911 సం॥ పాఠశాల ప్రారంభింపబడి క్రమక్రమేణ వృద్ధియై 100 సంఖ్యగల్గి ఇద్దరుపాధ్యాయులు దేవాలయ మంటపములో పరియైనపర్నీచర్ లేక, నల్లబల్లలులేక రికార్డుంచుకొనుటకు పెట్టెలేక ఎట్లు పనిచేయవలెనో దేవుడికే ఎఱుక. వర్షము వచ్చినప్పుడు బడి జరుగునా ఎండలెక్కువైతే పిల్లలెట్లు ఓపికతో పాఠములు వింటారు. గ్రామములో పాఠశాల కవసరమైనంత మంది ఎక్కువగా పిల్లలున్నారు. ముగ్గురుపాధ్యాయులు పనిచేయవచ్చును క్రమేణా 7వ తరగతి యుండుటకూ అవకాశమున్నది. కాక 3గురుపాధ్యాయులకుతగిన పాఠశాల భవనమును వెంటనే ప్రభుత్వము నిర్మించవలెనని ప్రార్థన.

తూమకుంటరీమపేనరావు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్, తూమకుంట (అనంతపురం)

యుద్ధకాండ

యుద్ధకాండ

85 వ సర్గ

తస్య తద్వచనం శ్రుత్వా రాఘవ శ్శోకకర్శితః
నోపధారయతే వ్యక్తం యదుక్తంతేన రక్షసా

విభీషణుడు చెప్పినమాట విన్నాడు రాముడు. కానీ తలమునకలుగా ఉన్న విచారములో మునిగి ఉన్నందువల్ల విభీషణ వాక్కు అర్థం చేసుకొలేకపోయాడు.

తతో ధైర్య మవష్టభ్య రామః పరపురం జయః
విభీషణ ముపాసీన మువాచ కపిసత్తమమ్ 2

అలా ఉండి కొంత సేపటికి ధైర్యం తెచ్చుకుని రాముడు హనుమంతుని దరిని కూర్చున్న విభీషణుణ్ణి చూసి అన్నాడు.

నైర్వ్యథాదిపతేః వాక్యం యదుక్తంవై విభీషణ!
భూయస్తద్బ్రూహి మిత్రాణి బ్రూహియత్తే వివక్షితమ్ 3

విభీషణా! ఏమిటో అన్నావు ఇంత సేపున్ను. ఏమిటదీ! మళ్ళీ చెప్పు. వినాలని తహతహగా ఉంది. విని అర్థం చేసుకుంటాను. వివరించి చెప్పు.

రాఘవస్య వచశ్శ్రుత్వా వాక్యం వాక్య విశారదః
యత్తత్పునరిదం వాక్యం బభాషేన విభీషణః 4

రాముని మాటవిని పరిస్థితిని అర్థం చేసుకున్నాడు విభీషణుడు. మాటాడే నేర్పు గలవాడు కనుక తానింతకు ముందు చెప్పినదే తిరిగి చెప్పాడు.

[ప్రక్షేపం]

23-9-1984 ఆదివారం శకః సం॥ 1906 ఆశ్వయుజం-1

* మేషం : రాజకీయంగా మీ కోరిక నెరవేరక పోవటంతో బాధపడుతారు. 'ఆశకిపోతే ఆసరే పోతుందనే' సామెత ఉన్నదిగదా ఆరోగ్య లోపం ఏర్పడుతుందేమో జాగ్రత్త!
* వృషభం : వదిమందిలో పేరు ప్రతిష్ఠలు రాగలవు. పెద్దల సంపర్కం ఏర్పడుతుంది. రాజకీయ వ్యవహారాలలో మీ అంచనా పొగిరాలేదని గ్రహిస్తారు.
* మిథునం : మీ తెలివితేటలు రాణించలేదని ఒకానొక విషయాన్ని గూర్చి బాధపడుతారు. వ్యాపారంలో లేనిపోని యిబ్బందులు తెచ్చుకుంటారు. అవకాశ వాదులను దగ్గరకు రానీయకండి.
* కర్కాటకం : మాతవాంశాలు గ్రహింపునకు రాగలవు. బాల కాలంగా రాక మునిగిపోయిందనుకొన్న డబ్బు ఎలాగో చేతికందుతుంది.
* సింహం : ముఖ్యులను కలిసికొని, మీ ఉద్యోగాన్ని గూర్చిన మంచి మాట వింటారు. రాజకీయంగా మీ పలుకుబడి అధికమవుతుంది.
* కన్య : వైజ్ఞానికంగా ఏదో మేలు చేకూరుతుంది. సంఘంలో పేరు ప్రతిష్ఠలు అమరుతాయి. వ్యవహారరీత్యా మీకు విజయం నిశ్చయం.
* తుల : వ్యాపారంలోగాని, వ్యవహారంలోగాని మీది పైచేయి అని అనిపించుకొంటారు. ఏదో ప్రత్యేకత మీకు కలదని పలుగురు మీ దగ్గరకు వస్తారు.
* వృశ్చికం : మాటల చమత్కారంతో కార్యసాధన చేసికోగలుగుతారు. పోగొట్టుకున్న వస్తువుల జాడ్గట్టా తెలిసికోగలుగుతారు. అది కొంతలో కొంత మేలేగదా!
* ధనుస్సు : కుటుంబానందం కొరకు కావలసినంత వస్తువులు సేకరించుకొంటారు. రాజకీయంగా మేలు కల్గినదనివిని ఆనందిస్తారు.
* మకరం : కళాసచిత్ర రంగానుభవం గలవారికి ఉత్తమ ఫలదాయక దినం. మీ యాశలకు రూపకల్పన ఆరంభం గమనించి అనందిస్తారు.
* కుంభం : మీ నిరంతర శ్రమ ఫలదాయకమవుతుంది. ఎట్టి పరిస్థితులందైనా మీకు అపకారం జరుగదని గ్రహించాలి. కొంత రకు అరోగ్యలోపం కనిపిస్తుంది. జాగ్రత్త వహించాలి.
* మీనం : వృత్తియందు ఏదోపెంపు. ఉద్యోగమందు ఏదో హోయి, అథవా 'ప్రమోషన్' లభ్యం కావటం గమనించ గలుగుతారు. అదాయానికి ఎలాంటి లోపంలేదు. గమనించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఉత్తమ విద్యార్థినులకు రజిత పతకాలు

అనంతపురం, సెప్టెంబరు 22 : స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మార్చి 84లో 10వ తరగతి పరీక్షలో స్కూలు ఫస్టు సంపాదించిన కుమారి ఎస్. ఎస్.ఎస్. పరమేశ్వరికి స్కూలుసెకండు అయిన కుమారి ఎస్.ఎస్. జయప్రదకు ఆయాపాఠశాల ఉపాధ్యాయ బృందం రజిత పతకములు ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయిని శ్రీమతి టి. లక్ష్మీబాయి ద్వారా అందజేశారు.

ఇంగ్లీషు లెక్కలు హిందీ సాంఘిక శాస్త్రములలో ప్రథమ ద్వితీయ స్థానములను సంపాదించిన విద్యార్థినులకుకూడా బహుమతులను ప్రశంసా పత్రాలనుకూడా అంద జేశారు.

ప్రభుత్వ అవార్డు గ్రహీత శ్రీ రాజుకు సన్మానం

రాజోలు, సెప్టెంబరు 22 : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వల్కిపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. సత్య వారాయణ రాజుకు వల్కిపురంలో పురజనులు, ఆర్య వైశ్య బృందం ఘనంగా సన్మానం జరిపారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు రాజోలు మండల అధ్యక్షులు శ్రీదోగూరి వసంతరావు సభకు అధ్యక్షత వహించగా మండల ఉపాధ్యక్షులు శ్రీరుద్రరాజు భీమరాజు సభను ప్రారంభించారు. రాజోలు మండలి సభ్యులు శ్రీ భూపతి వెంకట సుబ్బయ్య వల్కిపురం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. కృష్ణంరాజు మండల విద్యా విస్తరణాధికారి శ్రీ యస్. నాగభూషణం, డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ టి. సుబ్బారావు జూనియర్ ఇన్స్పెక్టర్ శ్రీ డి.వెంకటరెడ్డి, పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట బ్రహ్మానందం, శ్రీరాపాక వెంకట్రావు శ్రీ సత్య నారాయణ రాజు గణపగణపవలసు ప్రశంసించిరి. శ్రీ వి.వి. యస్. సూర్య నారాయణ రాజు వివిధ అంశాలను వివరించారు. సన్మానితులు శ్రీ సత్య నారాయణ రాజు ఉచిత రీతిన సమాధానమిచ్చారు. (క).

పెనుమదం గ్రామంలో నేత్ర చికిత్సాశిబిరం

పాలకొల్లు, సెప్టెంబరు 22 : పశ్చిమ గోదావరిజిల్లా పెనుమదంగ్రామంలో పాలకొల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ లోడ వెన్నుశ్రీరాములు అధ్యక్షతలో ఈనెల 16వ ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించ బడింది. తోట భైరవ వెంగళ సత్యనారాయణ రెడ్డి శిబిరం ప్రారంభ బోధనం చేశారు. కె.వి. ఆర్.ఆస్పత్రి నుల్యాల వీరరాఘవులు మరియూ రెండు వందల రోగులకు పరీక్షించి, వందలకొద్దీ ఉచితముగా పంపిణీ చేశారు

ఈ శిబిర నిర్వహణకు పెనుమదం గ్రామ సర్పంచ్ శ్రీ దేవరపల్లి సాయినాథుడు బండారు శేష వెంకట రామయ్య నాయుడు అన్ని సౌకర్యాలు కార్యక్రమం జరుగు ప్రదేశానికి క్షేమ పోకులు. (శ్రీ)

ఇందిరాతో రామారావు కుమ్మక్కు లేదు: నాయుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు సెప్టెంబరు 22:

ముఖ్యమంత్రిగా తిరిగి పదవి స్వీకరించిన తర్వాత శ్రీ ఎన్.టి. రామారావు కాంగ్రెస్ (ఐ) పార్టీకి సన్నిహితమవుతున్నారని జరుగుతున్న ప్రచారాన్ని టి.డి.పి. లెజిస్లేచరు పార్టీ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు వేరు ఖండించారు.

విభేదాలను అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రజలతో అమోఘమైన మద్దతు లభించింది కాంగ్రెసేతర ప్రతిపక్షాల పరిస్థితిని దెబ్బతీసేందుకు, కాలాన్ని మరుదుర్వినియోగం చేసే కుట్రలో భాగంగా జరుగుతున్నట్లు తాము అభిప్రాయపడుతున్నట్లు ఆయన తెలిపారు.

గత ఇరవై ఇటీవల ఒక నెలలోనూ ఎదుర్కొన్న అనుభవాల కారణంగా శ్రీ ఎన్.టి. రామారావు రాష్ట్ర ప్రజలకు స్వయంప్రతిపత్తిని, ఎట్టిపైన ప్రభుత్వాన్ని అందించటంలో తేలంలేదని టి.డి.పి. అనుకుంటున్నదని ఆయన చెప్పారు.

వివిధ కార్యక్రమాలు సక్రమంగానూ సత్వరంగానూ అమలు జరపడానికి వీలుగా అన్నిస్థాయిలలో ఉద్యోగులతో మమేకమై సంబంధాలను నెలకొల్పుకోవాలని శ్రీ రామారావుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పరిధాల దూషణల్పనలో కాంగ్రెసేతర ప్రతిపక్షాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంఘాన్ని ఏర్పాటు చేయనుంది అనుసరణగా టి.డి.పి. అభిప్రాయ పడుతున్నట్లు శ్రీ వెంకయ్య నాయుడు చెప్పారు. అయితే మంత్రివర్గ నిర్మాణం, రోజువారీ పరిపాలన యంత్రాంగపు కర్తవ్యాలు బాధ్యతలు మాత్రం ముఖ్యమంత్రి అధికార పరిధిలోనే ఉంటాయని ఆయన అన్నారు.

సలహా సంఘం ఏర్పాటు గురించి శ్రీ రామారావుతో తాను జరిపిన సంప్రదింపులను మంత్రివర్గంనుంచి తొలగించిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తానని ఆయన చెప్పారని శ్రీ నాయుడు తెలిపారు.

బియ్యం, చక్కెర అక్రమ రవాణా: డీఆర్‌పై చర్య

విశాఖపట్నం, సెప్టెంబర్ 22:

నరసీపట్నం, అనకాపల్లి తాలూకాలకు చెందిన గ్రామాలలో చౌకధరల దుకాణాలనుంచి అక్రమంగా వెల్లడవుతున్నట్లు రివాజా అవుతున్న 270 క్వింటాళ్ల బియ్యం 108 క్వింటాళ్ల 30 కిలోల పంచదార, 212 కిలోల కిరోసిన్ స్వాధీనం చేసుకోబడినట్లు ఒక ప్రకటన తెలియచేస్తున్నది. స్పెషల్ డిప్యూటీ తహసీల్దారు తమ సిబ్బందితో కలసి ఈ పని చేసినట్లు శ్రీ రామారావుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పాతబస్తీలో పగటిపూట కర్ఫ్యూ కొనసాగింపు

హైదరాబాదు సెప్టెంబరు 22

పాతనగరపు ప్రాంతాలలో పగటిపూట కర్ఫ్యూ ఎత్తివేయ బడుతుందని నిన్నటి ప్రకటనలోనున్నప్పటికీ కర్ఫ్యూ సంబంధిత ఆదేశాలను రద్దు చేసినట్లు వార్తలు వెలువడటం వల్ల కర్ఫ్యూను కొనసాగిస్తున్నారు. పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు ఈ విషయాన్ని తెలియజేశారు. పాతబస్తీలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

యాకుత్‌పురా, మహబూబ్‌నగర్, పాలమూరు ప్రాంతాలలో కర్ఫ్యూ కొనసాగింపు

ఇరిగేషన్ సంచి పంటల పీఆర్ పథకం

హైదరాబాదు, సెప్టెంబర్ 23:

ఈ సీజన్‌లో ఖరీఫ్ సీజన్‌లో వరి, జొన్న, పత్తి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలకు ఇరిగేషన్ పథకం అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పటికే కరువు రైతులు ఈ పథకం కింద దరఖాస్తులు సమర్పించారు. ఇప్పటికే రెండు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక ప్రభుత్వ ప్రకటనలో తెలిపారు.

పట్టువదలని యస్. యం. ఖాన్

మ్యూరిల్లీ, సెప్టెంబరు 22:

కాంగ్రెస్ (ఐ) పార్టీ నుంచి బహిష్కరించబడిన యం ఏ శ్రీ యస్. యం. ఖాన్ తాను ఇంకా పార్టీలోనే ఉన్నానని, ఇప్పటికీ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శినేనని చెప్పుకోవడమేగాక తనవిధానాలను తన కార్యాలయానికి కూడా హాజరైనాడు

స్టేట్ బాంక్ పార్లమెంట్ శాఖ ఏర్పాటుకు ఒక లేఖ వ్రాస్తూ తాను ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ పనులు తమకు వున్నదని ఆయన చెప్పుకున్నారు.

తనవాదం వివరిస్తూ ప్రధానికి రెండు లేఖలు వ్రాశానని, మరో లేఖ వ్రాస్తున్నానని శ్రీ యస్. యం. ఖాన్ పత్రికా విలేఖరులతో అన్నారు.

సభలు-సమావేశాలు

పిఠాపురం లోని ఆరోగ్య మాతకు ప్రార్థనా మందిరాల్స్ కార్మికులచే సాయంత్రం 6 గంటలకు సామూహిక కార్యక్రమం.

మంత్రివర్గంలో బి. జె. పి. చేరదు

శ్రీ ఎన్.టి. రామారావు మంత్రివర్గంలో చేరకూడదని తమ పార్టీకే కేంద్రకార్యవర్గం నిర్ణయం తీసుకున్నదని, అయితే మంత్రివర్గంలో చేరాలని శ్రీ రామారావు పంపిన ఆహ్వానం పట్ల పార్టీ కృతజ్ఞతలు తెలుపుతూ, శ్రీ రామారావు ప్రదర్శించిన స్నేహహస్తాన్ని తాము హర్షిస్తున్నామని శ్రీ వెంకయ్య నాయుడు తెలిపారు.

మంత్రివర్గంలో చేరకుండా వెలుపల ఉంటూ శ్రీ రామారావుకు బి. జె. పి. మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు.

రాష్ట్రాన్ని పరిపాలించడానికి ప్రజలు తెలుగుదేశం పార్టీకి ప్రత్యేకంగా తీర్పు ఇచ్చారని. ఉమ్మడి ప్రభుత్వం ఒక్కరోజు అయినప్పటికీ మంత్రివర్గంలో చేరడానికి తెలుగుదేశం పార్టీతో తమ పార్టీకి ఉమ్మడిగా ప్రచారం కాని కార్యక్రమం కాని ఏదీ లేదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో తాము ప్రభుత్వంలో చేరడానికి ప్రజలు తీర్పు లేదని భావించినందువల్ల రాష్ట్ర నాయకత్వంతో సంప్రదించి కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకున్నదని ఆయన వివరించారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అద్వాని ఈ విషయాన్ని తమకు తెలిపారని ఆయన చెప్పారు.

శ్రీ రామారావు ప్రభుత్వాన్ని బలపరచాలని ఆగస్టు 14 వ తేదీన తమ పార్టీ నిర్ణయించిందని, కొన్ని ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించినప్పటికీ కూడా తెలుగు దేశం ప్రభుత్వానికి మొదటి మంచి తాము సహకరిస్తూనే ఉన్నామని ఆయన అన్నారు.

అయితే శ్రీ రామారావు ప్రభుత్వం సుస్థిరతను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఆగస్టు 24 వ తేదీన వేచిచూడగా మద్దతు ప్రకటించామని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్య సరళికరణ కొరకు పోరాడ ఉద్యమంలో కామ్రేడ్‌లు పాల్గొంటున్నారని, ఉద్యమ పట్ల గర్వపడుతున్నామని, ఉద్యమం పట్ల పార్టీ కృతజ్ఞతలు తెలిపారు.

టి. జె. పి. కార్యకర్తలు చేసిన కృషి హర్షదాయకమని శ్రీ నాయుడు తెలిపారు.

కొందరు, ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వారు టి.డి.పి. వహించిన పాత్ర పట్ల, ప్రత్యేకించి తాము వ్యక్తిగతంగా చేసిన కృషిపై అనూయపడుతున్నారని, అటువంటి వారిపై దాని వదిలి కన్నా తమ చేయూనిగింపదేమీ లేదని ఆయన అన్నారు.

మంత్రి వర్గంలో చేరకుండా ఉండడం ద్వారా, సుస్థిరతను దెబ్బతీయడానికి కాంగ్రెసు (ఐ) చేస్తున్న ప్రయత్నాలను మరింత పటిష్టంగా ఎదుర్కొనవచ్చునని తాము వ్యక్తిగతంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు

శ్రీ రామారావు ప్రభుత్వానికి ప్రమాదం ఇంకా తొలగిపోలేదని తమ పార్టీ భావిస్తున్నట్లు సమస్యలు సృష్టించడానికి, ప్రాంతీయ మత విభేదాలను తట్టిలేపడానికి, కాంగ్రెసేతర ప్రతిపక్షాల మధ్య చీలిక తేవడానికి కాంగ్రెసు (ఐ) ప్రయత్నిస్తూనే ఉంటుందని అభిప్రాయపడుతున్నట్లు ఆయన తెలిపారు

శ్రీ ఎన్.టి. రామారావుతో పాటు ప్రజలు కూడా ఈ పరిస్థితులతో ఎటువంటి పరిస్థితి నైనా ఎదుర్కొనడంల

ఇక ప్రధానమైనపార్టీ జనతాయే: ఫెర్నాండెజ్

రాంచి, సెప్టెంబరు 21: కేంద్రంలో పార్లమెంటరీవ్యవస్థకు బదులుగా ఏదో ఒకపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచేలా అవకాశంవుండకూడదని, ఆ తర్వాత, దేశరాజకీయరంగంలో జనతాపార్టీ అతి ప్రధానమైన పార్టీగా ఆయారుకాగలదనీ, జనతాపార్టీ నాయకులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న పేర్కొన్నారు.

దేశరాజకీయాలలో, ఇం.కాం. తన అదుపు ప్రాబల్యం, కోల్పోతున్నదని తన అభిప్రాయం అని ఆయన విలేకరులతో చెప్పారు. కేంద్రంలో సుస్థిరమైన పటిష్టమైన ప్రభుత్వం స్థాపించుటకు ప్రజలు జనతా పార్టీని బలపరచాలని శ్రీ ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు. జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, పార్టీ బీహార్ విభాగం అధ్యక్షుడు శ్రీ త్రిపురారి ప్రసాదసింగ్ కూడా ఈ గోష్ఠిలో పాల్గొనారు.

జహీరాబాద్‌లో మినీ ట్రక్కుల ఉత్పత్తికర్మాగారం

విజయవాడ, సెప్టెంబరు 21: ఇండస్ లోని నిస్సాన్ మోటార్ కంపెనీ, హైదరాబాద్‌లోని ఆల్విన్ కంపెనీల ఆర్థిక, సాంకేతిక సహకారంతో కృష్ణాలో ఏర్పడిన ఆల్విన్ నిస్సాన్ లిమిటెడ్ వారు కొత్త ఆల్విన్ నిస్సాన్ కాబ్ స్టార్ అని పిలవబడే మినీ రవాణా వాహనాలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ఆల్విన్ నిస్సాన్ కాబ్ కాబ్‌స్టార్ పెట్రోల్ ఎల్. పి. జి. వెర్షన్‌లో భారతీయ రోడ్లపై రవాణాకు బాగా తగిన విధంగా రూపొందించబడ్డాయి.

ఇది 3 టన్నుల బరువును తీసుకుని జట్టే సామర్థ్యం కలిగి ఉంటుంది. అత్యధిక ఇంధన ఖర్చులో ఎక్కువ బరువులో అధిక దూరం ప్రయాణం పోయిన శక్తి కలిగి ఉంది. దాని ఆకారంలో గల నవీకరణాన్ని బట్టి వైవిధ్య క్రేంజుకు దించే విధాలుగా గలవు. ఇందులో పైభాగాన్ని విడిచిపెట్టి పైకి ఎత్తే విధాలు గలవు. ఇది లారీ వెనుకటి వెడల్పు 4, ముందు 2 చక్రాలపై నడుస్తుంది.

ఈ కంపెనీని 1983 జూలై 8నహైదరాబాద్‌లో మరియు కీరులోని జహీరాబాద్‌లో స్థాపించారు. మోటారు కంపెనీకు ప్రసిద్ధి గాంచిన మద్రాసు, బొంబాయిలకు మధ్యగా ఉంది.

ఈ కంపెనీ పెట్టుబడి రు. 52 కోట్లు అని అంచనా వేశారు. దీన్ద్వారా రు.1670 లక్షలు, రుణాల ద్వారా 3515 లక్షలు, కేంద్ర సబ్సిడీ ద్వారా రు. 15 లక్షలు పెట్టుబడికి సమకూరుతాయి. దీనిలో రు. 600 లక్షలు ఆల్విన్ భరిస్తుంది. రు. 250 లక్షలు నిస్సాన్ మోటార్ కంపెనీ భరిస్తుంది. మిగిలిన రు. 820 లక్షలు షేర్ల ప్రజలకు అమ్మేస్తారు. ఈ కంపెనీ త్వరలో పని చేయటం ప్రారంభిస్తుంది.

1985 ఫిబ్రవరి నాటికి వాహనాలు కార్యాచరణలోకి రాగలవని విన్న పరిగిన పత్రికా సమావేశంలో ఆ కంపెనీ అధికారులు వెల్లడించారు. ఒక కాబ్‌స్టార్ వాహనాన్ని ప్రదర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో మా దక్షిణ రాష్ట్రాలకు సుందరం మోటార్సు ఈ కంపెనీ వంటివారులు. విజయవాడ ముక్కావల్లి ఆటోమోటివ్స్ వారు కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు వంటివారులు.

ఆల్విన్ కంపెనీ తరఫున నర్సీస్ ఇంజినీరు శ్రీనివాస్, సుందరం మోటార్స్ డివ్యూటీ బ్రాంచి మేనేజరు శ్రీ టి. ఎన్. ప్రభాకరరావు సమావేశంలో పాల్గొన్నారు.

ముక్కావల్లి ఆటోమోటివ్స్ అధినేతలు ఈ నెలాఖరిలోగా 20 ఇండోసుజికి మోటార్ సైకిళ్ళు మార్కెట్‌లోకి విడుదల చేస్తామని, ప్రతి నెల 30 విడుదల చేస్తామని చెప్పారు.

ప్రపంచఆయుధమార్కెట్‌లో చైనా ప్రవేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: "ఆక్సు టాన్స్ ఫ్రీ" అనే ఒక బ్రిటిష్ రక్షణ పత్రికలో జరుగుతున్న చైనా మొట్టమొదటి పెద్దగా పేజీ ప్రకటన ఫ్రకటించింది. ప్రపంచ ఆయుధ మార్కెట్‌లో ప్రవేశిస్తున్నట్లు తద్వారా చైనా బహిరంగంగా ప్రకటించినట్లయింది.

ఆయుధాల ఆయుధాల పర్యవేక్షణ (రంగుల పోటీలు) ఆ ప్రకటనలో చైనా అధికారిక ఆయుధ త్రిశూలం పి కె ఎస్ "ఎ ఎల్ కే" ప్రచురించింది.

అది సూక్ష్మ మైనది, పటిష్ఠమైనది, శక్తివంతం తక్కువ ప్రయోజనం పొందగలదనీ, ఆ సంస్థ ప్రకటించింది.

ఈ రంగుల పోటీలో ఆయుధాల మిరిండ్ బడలేదు గాని, రక్షణ పరికరాలు అవి, 152ఎమ్.ఎమ్. హెచ్‌పి టర్లు, 122 ఎమ్.ఎమ్.న్యూటంలోపెట్టిన హెచ్‌పి టర్లు, 107 ఎమ్. ఎమ్. దాకా లాంచర్లు, 14.5 ఎమ్. ఎమ్. మోనో విద్యుదకి తుపాకులు, 7.62 రైఫిళ్ళు, 500, 250 కె. జి. బాంబులు అని అంటున్నారు.

పోలీసు కస్టడీలో విద్యుత్ మృతి

జైపూర్, సెప్టెంబరు 22: ఇక్కడ పోలీసు కస్టడీలో శ్రీ దౌలత్ కంతియా అనే వ్యక్తి మరణించాడు. పోస్టుమార్టం పేజీ పేజీ రిపోర్టు ఇవ్వడానికి ఉత్తర్వు చేయబడింది.

ఒక దొంగతనం కేసులో నిర్బంధం లోకి తీసుకోబడిన కాంతియా పోలీసు కస్టడీనుండి తప్పించుకొని పారిపోవాలని చూచాడని అన్నారు. కాయినెట్ అమర్చిన రైఫిల్‌తో వున్న కానిస్టేబుల్ అతనికి అడ్డుగా ఆ కాయినెట్ కాంతియా పొట్టలో గుచ్చుకుపోయిందని. - కాంతియాను ఆస్పత్రికి తీసుకు పోయారని, అక్కడ అతను మరణించినట్లు డాక్టర్లు తెలిపారని ఏ ఎస్.పి చెప్పారు.

అయితే పోలీసులు కాంతియాను హింసించి చంపారని ఏ.జె.పి. జాతన సత్యులు శ్రీమతి ఉజ్వల అరోరా ఆరోపించారు.

కల్లు, సారా, వ్యభిచారం—మాతంగులు: ఆదియుగానికి చెందిన మరో వ్యవస్థ

వరంగల్, సెప్టెంబరు 22:

వరంగల్ పారంపర్యంగా వ్యభిచారానికి మారుపేరు అని చరిత్ర బయటపడి చెప్పి పోయిన ఈ జిల్లాలోనే మహిళలను మాతంగులుగా మార్చే ఆదియుగానికి చెందిన మరో వ్యవస్థ అక్కడక్కడా వుంది. మాతంగిగా మారిన మహిళ తప్పనిసరిగా వ్యభిచార జీవితానికి అలవాటు పడిపోవలసిందే. ఇది ఆచారం అంటారు మారు ప్రజలు.

ఈ ఆచారాన్ని పాటించే కొన్ని కుటుంబాలు జిల్లాలో అక్కడక్కడ వున్నాయి. అదునిక యుగంలో కూడ ఈ ఆచారాన్ని అరికట్టే చట్టాలు లేకపోవడం కారణంగా మారు భారతానికి ముక్కుపచ్చలారని బాలికలు బలి అయిపోతున్నారు.

గ్రామ దేవతలకు జరిపే పూజల్లో "మాతంగి కలదు" వాక ఆచారంగా అనాది నుండీ వస్తోంది. కలు పుక్కిట పట్టి మట్టా చేరిన బాలికపై మాతంగి ఇచ్చేస్తే తమ పాపాలన్నీ పటాపంచలయి పోతాయనే నమ్మకం ఇక్కడి మారుమూల గ్రామాల్లో వున్న మారు ప్రజలు కొందరికి వుంది. ఇలాటి మూఢ నమ్మకాల కారణంగా లభించే పారితోషికాల వల్ల ఆసక్తి చూపి తమ బాలికల్ని మాతంగులుగా మార్చేందుకు కొందరు తల్లిదండ్రులు అంగీకరిస్తారు.

ప్రపంచ జ్ఞానం ఎంతమాత్రంలేని పదేళ్ళ వయసు బాలికని ఎంపిక చేసి మాతంగిగా మారుస్తారు. దేవాలయం వద్ద వాక గోతిని తవ్వి బాలికను ఎనుపు తొలుతమ రాసి నగ్నంగా ఆ గోతిలో కూర్చోబెట్టి వేపకుండలతో నిండి వేస్తారు. మూడు రోజుల పాటు ఆ అమ్మాయిని ఆ గోతిలో వుంచి పాలు మినహా మరేలాటి ఆహారము కూడ ఇవ్వరు. ఈ తంతు ముగియగానే ఆ బాలిక "మాతంగి"గా మారినట్లు ప్రకటిస్తారు.

ఆమె కట్టిన బాసు తప్పిపోయిన "మాతంగి" సుమంగళి గానే వుంటుంది కుల పెద్ద అమె ఒళ్లో మూడుముళ్ళు వేస్తాడు ఆమెకు "బిందు" పేరుతో కూడ పేర్లుపెడతారు. యుక్త వయసు రాగానే అమె తనకు ఇష్టమైన వాడిలో తదితరాన్ని కాపురానికి తీసుకోవచ్చు.

దేవాలయాల్లో చందు వేయటం కల్లు పుక్కిలించి ప్రజలపై ఉమ్మి వేసి వారిని పాపి పరుచుకులను చేయటం మానంగి పని. ఈ కారణంగా అమె కల్లు, సారా త్రాగటం, వ్యభిచరించటం అలవరచుకుంటుంది. కొన్నాళ్ళకు కల్లు, సారా త్రాగలేనిదే బ్రతుకు వేయలేని స్థితికి దిగజారుతుంది. దేవాలయాల్లో జరిగిన పారితోషికం వారికి పోషణం వలన వ్యభిచార జీవితానికి అలవాటు పడుతుంది. అదానికి అలవాటుపోయిన "మాతంగు"లంతా దుర్భర జీవితానికి లోనయ్యారు.

ఈ మాతంగి వ్యవస్థ వరంగల్ జిల్లాలో చాలా తక్కువగా కనపడినా పక్కన, కోస్తా ప్రాంతాల్లో ఎక్కువగా అగపడుతుంది. (పి)

కరీంనగర్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, నిధులు మంజూరు చేయాలి

కరీంనగర్, సెప్టెంబరు 22

గత సంవత్సరం అతివృష్టితో అష్ట కష్టాలు పాలయిన కరీంనగర్ జిల్లా రైతాంగం ఈ దాది అనావృష్టితో తీవ్ర ఆందోళన చెందుతున్నదని అందువల్ల తక్షణం జిల్లాను కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించి అందుబాటులో ఉన్న నిధులను మంజూరు చేయాలని కరీంనగర్ జిల్లా బి.జె.పి. యువమోర్చా అధ్యక్షుడు శ్రీ బండి గణపతి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత కరీఫ్ పంటలకు నీటి పారుదల అవకాశాలు మధ్యం కావడం వలన పొగుపడి అయిన పొలాల్లో 75 శాతానికి పైగా ఎండిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడమే గాక వేసవిని మరపించే ఎండలు ఉండడం వలన వ్యవసాయం తావల్లో నీటి ఊట లేకుండా పోయిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో వ్యవసాయ రావులవంట్లలో ప్రథమ స్థానంలో ఉన్న కరీంనగర్ జిల్లాలో దాదాపు 80 వేల వ్యవసాయ రావులున్నాయనీ, వాటిని ఆధారంగా చేసుకొని పాగు చేస్తున్న రైతులు కరెంటులో వోల్టేజి వలన అగడాలకు గురవుతున్నారని, పాగలున పొలాలు ఎండిపోవడం వలన భవిష్యత్తులో జిల్లాలో తిండిగింజలకు తీవ్రమైన కరువు ఏర్పడగలదని ఆయన చెప్పాడు. గత ఏడాది రింజల ఎకరాల్లో వరి వంట పాగుకాగా ఈ ఏడాది లక్ష 92 వేల ఎకరాల్లో మాత్రమే పాగు అయిందని వ్యవసాయశాఖ వారు చెప్తున్నారని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో కూడా సరిపడ నీళ్ళు దొరకక రైతులు ఆందోళన చెందుతున్నారనీ, ఇటువంటి తీవ్ర పరిస్థితుల్లో ఎన్నికల ఆంతరా వేసి యుద్ధ ప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం తన నిపుణుల బృందాన్ని పంపి ప్రస్తుత అనావృష్టి పీడిత ప్రాంతాల గురించి ఒకేదికట పొందాలని, కేంద్ర బృందం రాక కోసం ఎదురు చూడకుండానే తక్షణమే రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతాంగం ప్రత్యక్ష చర్యకు దిగగలదని ఆయన హెచ్చరించాడు. (హి.స.)

బి. యి. డి. లో సీట్లు పెంచాలని విజ్ఞప్తి

అల్లగడ్డ, సెప్టెంబరు 22:

అల్లగడ్డ పట్టణంలోని అంబాకార్ రెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ సెంటు అనే సంస్థ తన ఆధ్వర్యంలో నెలకొల్పిన బి.యి.డి. కళాశాలకు ప్రభుత్వం 100 సీట్లు మాత్రం కేటాయించింది. కాని యీ కాలేజీకాలేనే గాక చుట్టూ వున్న కాలేజీకాల సుంచి వందలాదిగా పట్టభద్రులు సుంచి బి.యి.డి. కళాశాలలో చేరటానికి దరఖాస్తులు వస్తున్నట్లు తెలుస్తున్నందున కరణ్వాడేటి శ్రీ కె. రామలింగారెడ్డిని పట్టభద్రులు 100 సీట్ల నుండి మరికొన్ని సీట్లు కేటాయించాలని కోరారు. అందుమీరకు డా. రామలింగారెడ్డి ప్రభుత్వానికి విన్న వించగల నని తెలియపరచారు. పట్టభద్రులు అల్లగడ్డలో పాలిటెక్నికల్ కాలేజి, ఉమెన్స్ జూనియర్ కాలేజి కూడా ఏర్పాటు చేయించాలని, ప్రస్తుతం వున్న బి.టి.ఇ. కళాశాలలో ఎలక్ట్రికలు, మెకానికల్, మొదలైనవి లేవని ఏర్పాటు చేయించాలని, పట్టభద్రులు కోరారు. పట్టభద్రులు ప్రభుత్వానికి ప్రత్యేకంగా బి.యి.డి. కళాశాలకు యీ విద్యాసంవత్సరంలోనే అదనపు సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేయమన్నారు.

దస్తా వేజుల లేఖర్ల విజ్ఞప్తి

అల్లగడ్డ తాలూకా దస్తావేజుల లేఖర్ల సంఘం అధ్యక్షులు శ్రీ గోనా నాగిరెడ్డి ఇటీవల తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ దస్తావేజుల లేఖర్ల సంఘం వారు. (రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసియున్న ప్రజా పేటు ఉత్తర్వు, రైతుల సంస్థలను రద్దు చేయవద్దని యీ ఉపాధి ఉండదు వల్ల 20 వేల మందికి జీవనోపాధి గడుస్తోందని అన్నారు. ప్రతి తాలూకాలోని దస్తావేజుల లేఖర్ల సంఘములవారు ప్రభుత్వానికి పత్రికల ద్వారా విన్నవించాలని. శ్రీనాగిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ పత్రికల వారికి తెలియపరిచారు.

ఆయుర్వేద వైద్యశాలకై విజ్ఞప్తి

అల్లగడ్డ తాలూకా ముత్యాలపాడు గ్రామంలో జేసీడు వైద్య శాలవారి సహకారంతో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను ఏర్పరచు కోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. యిందుకొరకై ప్రభుత్వానికి కొంత నగదు, వలయు స్థలం యివ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్థానిక సర్పంచ్ శ్రీ ఎడుకలయ్య ప్రెస్టీ పత్రికలవారికి తెలియ పరిచారు. ముత్యాలపాడు గ్రామం జనాభా 10 వేలకు పైగా వుంది. యీ ప్రాంతం నల్లమల కనుమల క్రింద వుంది. వనమూలికలకు ప్రసిద్ధ జిల్లాలకు ఉపయోగపడేలా వేసేలా. ఏర్పాటుకం వంటి విన్నవిన్న మూలికలు అపారంగా ఉన్నవని అయుర్వేద వైద్యులంతా నేకరిస్తూ ఉంటారు. ప్రభుత్వం వారు ముత్యాల ఆయుర్వేద వైద్యశాలను ఏర్పరచటంలో ముందు కనినం 10 ఎకరాలతో ప్రారంభించి 30 పడకలు పెంచవలసి వుంటుంది. డాక్టరుతో పాటు డి డాక్టరు కూడా పోస్టు చేయటం ఎప్పటికి వుండునట్లు ఏర్పాటు చేయాలి వుంటుంది. యిక్కడ మగాలి, ఎరుకల, చెంచు, తెలుగువారి జనాభా అధికం. వీరంతా పేద ప్రజలు. కొండ కెళ్ళి మనుకు చేసుకొనేవారు, అందుచేత అన్నారు.

తండ్రిని చంపి, అనాదను దయచూపండి అన్నట్లు ఉంది నాదెండ్ల వ్యవహారం: సుబ్రహ్మణ్యం ఛలోక్తి

పూనె, సెప్టెంబరు 22:

తండ్రిని చంపిన వాడు, అనాథను కనక దయ చూపించాలి అని వేడుకున్నట్టుంది భాస్కరరావు వ్యవహారమని మాజీ కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించాడు. విశ్వాస ప్రకటన కోసం కాను శాసన సభను సమావేశపరిచినపుడు అయితే ఈ మంత్రి ఆశయం నెరవేరకుండా కొందరు శాసన సభ్యులు గుంపుచేసినప్పుడు సభ బాయిదా పడితే అందుకు తనదైన భాష్యత అవుతుందని శ్రీ భాస్కరరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చేసిన ప్రకటన గురించి ప్రస్తావించి సరదా ధోరణిలో శ్రీ సుబ్రహ్మణ్యం పై కదంగా వ్యాఖ్యానించారు.

ఇక్కడ డా. ఎస్. బి. పటేలర్ స్మారకోపన్యాసాన్ని చేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విధంగా వ్యాఖ్యానించినప్పుడు సభికులు గొల్లుమన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన హేయమైన రాజకీయ నాటకాన్ని బహిర్గతం చేసినందుకు పత్రికలను ఆయన అభినందించారు.

ఎంత పవిత్ర పదవులో వున్నప్పటికీ ఎవరైనా తప్పు చేసినప్పుడు పత్రికల వారు నిర్భయంగా విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు.

డా. పటేలర్ వంటి సాహసికులయిన పత్రికా రచయితల వల్లనే ఆంధ్ర విద్యా గంధం లేని ప్రజల్లో ఎక్కువగా జైత్రయం వచ్చిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సంఘటనల లోని వాస్తవాలను పత్రికలు బయటపెట్టి నందువలనే, ఆ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించే అవకాశం ఎప్పుడుంటుందని ఆయనన్నారు.

మరాఠీ దినపత్రిక "సకాల్" స్థాపక దినాన డా. పటేలేకర్‌కు ఆయన నివాళులు అర్పించారు.

ప్రజాశక్తిముందు ఇందిరమ్మ నియంతృత్వ యుక్తికి పరాజయం

హైదరాబాద్ సెప్టెంబరు 22:

సదస్సుంత్రంగా వచ్చిన భాస్కరరావు మంత్రి వర్గం రాజీనామా చేసే వరకు ప్రజలు నిద్రపోలేదని. శ్రీమతి గాంధీ తన పదకంలో శాస్త్రీయంగానైనా పోటమిని అంగీకరించక తప్పదని సి. పి. ఐ (ఎం. ఎల్) రాష్ట్ర కార్యదర్శి శ్రీ పైల వాసుదేవరావు వ్యాఖ్యానించారు. అయితే ఆమె కొత్త పదకాలు చేయవచ్చని భావించవచ్చని ఆయన హెచ్చరించారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజల చేతుల్లో ఇందిరా గాంధీ నియంతృత్వం పోరిపోయిందనేది స్పష్టమని ఆయన అన్నారు.

"మరల శ్రీ రామారావు అధికారంలోకి రావడంవల్ల ప్రజల కేదో జరిగిపోతుందని, ప్రజాస్వామ్యం మూడుపువ్వులు అరుకాయలుగా విలసిల్లుతుందని ప్రజలను నమ్మించజూస్తున్నారు. ఇది ఒట్టి దగా, మోసం. పెదల కంటా అనుకూలంగా వుండు అయుర్వేద వైద్యాలను ప్రభుత్వం ఏర్పరచి యీ ప్రాంతంలో జరిగిన వైద్య చికిత్సలు లభించునట్లు చూడాలని సర్వులను ఎడుకలయ్యగారు విజ్ఞప్తి చేస్తూ అన్నారు.

రాజిరెడ్డికి మంత్రి పదవి: కార్మిక నాయకుల అభ్యర్థన

హైదరాబాదు, సెప్టెంబరు 22

శ్రీరామసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ వద్ద కార్మికుల సిబ్బంది యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణస్వామి, కార్యదర్శి శ్రీ సత్యనారాయణస్వామి ఒక ప్రకటనలో శ్రీ ఎన్టీ ఆర్‌ను అభినందించారు. హుజూరాబాదు ఎం. ఎల్. ఎ. శ్రీ కోట రాజిరెడ్డిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని కోరారు. ఎట్టి ప్రలోభాలు లొంగక శ్రీ రామారావు పైపే ఆయన నిలబడుతూ వచ్చారని తెలిపారు.

కేంద్రంలో ఈసారి ఏకపక్ష ప్రభుత్వం ఏర్పాటుకాదు

రాంచి, సెప్టెంబరు 22:

వచ్చే లోక్‌సభ ఎన్నికల అనంతరం ఏ ఒక్క పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు లేవని, జనతాపార్టీ అధినేత దేశరాజకీయ రంగంలో బలమయిన శక్తిగా రూపొందిగలదని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నూరిపారు. విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలలో కాంగ్రెసు (ఇం) తనవట్టును జారవిడచు ఇక్కట్లకు వస్తున్నదనీ, కనుక కేంద్రంలో బలమయిన, విజయమయిన మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకుగాను జనతాపార్టీ విప్లవాలు సమర్థించాలని కోరారు. శ్రీ చంద్రశేఖర్, జీవోడకాల అధ్యక్షులు శ్రీ త్రిపురారి ప్రసాదసింగ్ ఈ గోష్ఠికి హాజరైనారు.

ఇళయరాజాతో వీ సాయంత్రం

హైదరాబాదు, సెప్టెంబరు 22:

'ది మ్యూజికి' సాంస్కృతిక సంస్థను ఆదివారం 23వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో జరిగే ఒక కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ ఇళయరాజా ప్రారంభిస్తారు. ఆ తదనంతర సేవర్య గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఇళయరాజాను సత్కరిస్తారు. ఆ తదనంతర ఇళయరాజా సంగీత కార్యక్రమం వుంటుంది.

ఎన్టీఆర్‌కు కార్మికుల మద్దతు

హైదరాబాదు, సెప్టెంబరు 22:

నాదారం, కుషాయిగూడ పారిశ్రామిక వాడల కార్మికులు శ్రీ ఎన్. టి. రామారావుకు తమ మద్దతును ప్రకటించారు. మూడుపొద్దు బండ్లను కిలయవంతంగా జరిపారు.

సిక్కిం గూర్ఖాలీగ్ అధ్యక్షులుగా బాస్నెట్

గాంగ్‌టక్, సెప్టెంబర్ 22:

సిక్కిం శాసనసభ మాజీ ఉపసభాపతి శ్రీ లాల్‌బహదూర్ బాస్నెట్ ఇం. కాం.కు రాజీనామా ఇచ్చి గూర్ఖాలీగ్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నరబహదూర్ భండారీ అధికారం నుంచి తొలగించబడినప్పటి నుంచి ఇం. కాం. పని చేస్తున్న తీరు తమకు అగౌరవంగాన్నీ, అసంతృప్తిని కలిగించిందని చెప్పారు. గూర్ఖాలీగ్ ప్రజల అవసరాలు తీర్చాలని పని సమ్మెకం కలిగించిన్నారు.

ఎన్టీఆర్ విజయం: ప. బెంగాల్ అధికార ఫ్రంట్ హర్షం

కలకత్తా, సెప్టెంబరు 22:

శ్రీ ఎన్. టి. రామారావు శాసనసభ విశ్వాసాన్ని దూరగొన్నందుకు పశ్చిమ బెంగాల్‌లో పాలకపక్ష సంఘటన సభ్యులు హర్షాన్ని వ్యక్తంచేశారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సి.పి.ఎం సభ్యుడొకరు లేచి నిలబడి, శ్రీ రామారావు విశ్వాస తీర్మానంపై విజయం సాధించారని, ప్రజాస్వామ్యమే నిస్సందేహంగా గెలిచిందని ప్రకటించారు. ఈ పోరాటం సాగించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలను మనమంతా అభినందించాలి అని ఆయన అన్నారు.

కొందరు మంత్రులతో సహా పాలకపక్ష సభ్యులు బల్లలు బరిది హర్షధ్వానాలు చేయగా ఇందిరా కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులు అవహేళనగా కేకలు వేశారు.

తండ్రిని చంపి, అనాదను దయచూపండి అన్నట్లు ఉంది నాదెండ్ల వ్యవహారం: సుబ్రహ్మణ్యం ఛలోక్తి

పూనె, సెప్టెంబరు 22:

తండ్రిని చంపిన వాడు, అనాథను కనక దయ చూపించాలి అని వేడుకున్నట్టుంది భాస్కరరావు వ్యవహారమని మాజీ కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించాడు. విశ్వాస ప్రకటన కోసం కాను శాసన సభను సమావేశపరిచినపుడు అయితే ఈ మంత్రి ఆశయం నెరవేరకుండా కొందరు శాసన సభ్యులు గుంపుచేసినప్పుడు సభ బాయిదా పడితే అందుకు తనదైన భాష్యత అవుతుందని శ్రీ భాస్కరరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చేసిన ప్రకటన గురించి ప్రస్తావించి సరదా ధోరణిలో శ్రీ సుబ్రహ్మణ్యం పై కదంగా వ్యాఖ్యానించారు.

ఇక్కడ డా. ఎస్. బి. పటేలర్ స్మారకోపన్యాసాన్ని చేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విధంగా వ్యాఖ్యానించినప్పుడు సభికులు గొల్లుమన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన హేయమైన రాజకీయ నాటకాన్ని బహిర్గతం చేసినందుకు పత్రికలను ఆయన అభినందించారు.

ఎంత పవిత్ర పదవులో వున్నప్పటికీ ఎవరైనా తప్పు చేసినప్పుడు పత్రికల వారు నిర్భయంగా విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు.

డా. పటేలేకర్ వంటి సాహసికులయిన పత్రికా రచయితల వల్లనే ఆంధ్ర విద్యా గంధం లేని ప్రజల్లో ఎక్కువగా జైత్రయం వచ్చిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సంఘటనల లోని వాస్తవాలను పత్రికలు బయటపెట్టినందువలనే, ఆ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించే అవకాశం ఎప్పుడుంటుందని ఆయనన్నారు.

మరాఠీ దినపత్రిక "సకాల్" స్థాపక దినాన డా. పటేలేకర్‌కు ఆయన నివాళులు అర్పించారు.

నేడే చూడండి నేడే చూడండి

నేడు 4 ఆటలు

సుదర్శన్ 70 ఎంఎం ఎ/సి హైదరాబాదు 11-30 2-30 6-00 9-00
ప్రశాంత్ ఎ/సి నికిందరాబాదు 11-00 2-00 6-00 9-00
శ్రీరమణ ఎ/సి అందరి పేట 11-00 2-00 6-45 9-45
షామ్ ఎ/సి కైరతాబాదు 11-15 2-15 6-00 9-00
రామచంద్ర ఎ/సి మల్కాజిగిరి 11-30 2-30 6-30 9-30
శీష్ మహల్ అమీర్ పేట 12-00 3-00 6.45 9-45
షా థియేటర్ హెచ్ఎంటి రోడ్ 11-00 2-00 6-00 9-00
గీత ఎ/సి రామచంద్రాపురం 11-45 2-45 6-45 9-45
కృష్ణ చిత్రమందిర్ పుష్పక్ 12-00 3-00 7-00 10-00
లత ఎ/సి నాంపల్లి (రోజూ ఉ. 10-45 గం.క)
రాధిక ఎ/సి వరంగల్ వరంగల్
దుర్గాకళామందిర్ వరంగల్
గీత్ ఎ/సి హన్మకొండ
ప్రభాత్ నిజామాబాదు
నటరాజ్ నిజామాబాదు (ఆదివారం ఆటలు మాత్రమే)

అడ్వాన్సు బుకింగ్:- అన్ని థియేటర్లలోను ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. — శ్రీ బాలాజీ ఫిలింస్ విడుదల.

సాహిత్య మాసపత్రిక

"భారతి" చదవండి

నేడే చూడండి నేడే చూడండి

నేడు 4 ఆటలు

గమనిక: సుదర్శన్ 35 ఎం ఎంలో 28 వ తేది శుక్రవారం వరకు రోజు 4ఆటలు

సుదర్శన్ 35 ఎం ఎం ఎ/సి హైదరాబాదు 11-00 2-15 6-00 9-00
మంజు ఎ/సి సికిందరాబాదు 11-00 2-15 6-00 9-00
శోభన ఎ/సి బాలానగర్ 11-00 2-15 6-00 9-00
మీరా ఎ/సి కైరతాబాద్ 11-00 2-15 6-00 9-00
కోణార్క్ ఎ/సి దిల్‌సుఖ్‌నగర్
శ్రీదేవి ఎ/సి లంకలగూడ 11-45 3-00 6-45 9-45
రాధిక కాప్రా
సత్యం 70 ఎం ఎం ఎ/సి అమీర్‌పేట 11-45 3-00 6-45 9-45
కాకతీయపిక్చర్ ప్యాలెస్ ఎ/సి వరంగల్
అశోక్ ఎ/సి హనుమకొండ
వినోదా డీలక్స్ ఎ/సి ఖమ్మం
లలిత మహల్ ఎ/సి నిజామాబాద్

అడ్వాన్సు బుకింగ్: సుదర్శన్ 35 ఎం ఎం, శ్రీదేవి మరియు శోభనలలో రోజు ఉ. 11 నుండి 1 గం. వరకు మరియు సా. 4 నుండి 5 గం. వరకు గలదు. మిగిలిన అన్నిథియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. — శ్రీ వెంకటకృష్ణ

నేడే చూడండి నేడే చూడండి

టాకీ పరోక్ మరియు అనిల్ కపూర్ నేటి సంచలన నటులు మొదటి సారిగా కలిసి నటించిన గొప్ప యాక్షన్ చిత్రం.

'అందర్ బాహర్'

టాకీ టాకీ పరోక్, అనిల్ కపూర్, మూన్ మూన్‌సేన్ కిం, పరీక్షిత్ సహాని, గుల్షన్, గ్రోవర్, కాజల్ కిరణ్, గుర్‌బచన్‌సింగ్ మరియు దాన్ని.

నేడు 4 ఆటలు

సూర